RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 81 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 13 శుక్రవారం,జూన్,2025 | పేజీలు : 4+ | ₹3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ఢిల్లీలో పర్యటిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్

- తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతమ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ తో కలిసి ఢిల్లీ పర్యటనకు వెళ్లిన నరేందర్
- ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ నూతన అధ్యక్షుడు రాజేంద్ర గౌతం పాల్ కు నరేందర్ అభినందనలు
- ఏఐసీసీ ఓబీసీ మైనార్టీ ఇంచార్జ్ కొప్పుల రాజును సైతం అభినందించిన నరేందర్





రాజేంద్రనగర్, జూన్ 12(నగరనిజం ప్రతినిధి):రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ ఢిల్లీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ఈ మేరకు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా గడిపిన నరేందర్ ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ జాతీయ అధ్యక్షుడిగా నియమితులైన రాజేంద్ర గౌతమ్ పాల్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందించారు. గురువారం నాడు తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతమ్ తో పాటు పీసీసీ ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు,శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ తో కలిసిజెల్లపల్లి నరేందర్ గురువారం నాడు శంషాబాద్ విమానాశ్రయం నుండి ఢిల్లీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. కాంగ్రెస్ అధిష్టానం ఏఐసీసీ జాతీయ ఎస్సీ డిపార్ట్మెంట్ కు పూతల అధ్యక్షుడిగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, దళిత నేత రాజేంద్ర గౌతమ్ పాల్ ను నియమించింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పర్యటనకు వెళ్లిన జెల్లపల్లి నరేందర్ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతమ్,పీసీసీ ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ జాతీయ సి డిపార్ట్మెంట్ అధ్యక్షుడిగా నియమితులైన రాజేంద్ర గౌతమ్ పాల్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు.

**• కొప్పుల రాజు ను ఘనంగా సన్మానించిన జెల్లపల్లి నరేందర్**

మరోవైపు ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జెల్లపల్లి నరేందర్ అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ మరియు ఓబిసి మైనార్టీ ఇంచార్జ్ కొప్పుల రాజును సైతం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు కొప్పుల రాజుకు శాలువా కప్పి పుష్ప గుచ్చబంధించి నరేందర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన జెల్లపల్లి నరేందర్.... కాంగ్రెస్ పార్టీ జాతీయ ఎస్సీ సెల్ నూతన అధ్యక్షుడిగా పార్టీలో సీనియర్ నాయకుడైన రాజేంద్ర గౌతం పాల్ ను నియమించినందుకు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, పార్లమెంటులో విపక్ష నేత రాహుల్ గాంధీ తో పాటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కు కృతజ్ఞతలు చెప్పారు. రాజేంద్ర గౌతమ్ పాల్ సారథ్యంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ మరింతగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే తెలంగాణలో రేవంత్ రెడ్డి సానుధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టడం ద్వారా మాదిగల చిరకాల వాంఛను నెరవేర్చిందని జెల్లపల్లి నరేందర్ గుర్తు చేశారు. దేశంలో మరే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీతిలో రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ తో పాటు బీసీ కుల గణన చేపట్టి అందరికీ ఆదర్శంగా నిలిచిందని నరేందర్ కొనియాడారు.

## వరద నీటికి అడ్డుగా మిషన్ భగీరథ మెయిన్ వాల్



మహేశ్వరం జూన్ 11 (నగరనిజం). :వరదనీటికి అడ్డుగా మారిన మిషన్ భగీరథ మెయిన్ వాల్ తో కాలనీ వాసులు ఆందోళనకు గురవుతున్నారు. కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి ఎస్సీ కాలనీలో గత కొన్ని నెలలుగా అంగన్వాడీ కేంద్రం పక్కనే ఉన్నటువంటి కల్వర్టు వద్దా మిషన్ భగీరథ గేట్ వాల్ పక్కకు ఓరిగి వరద నీరు వెళ్లకుండా అడ్డుగా మారింది. భారీగా వర్షాలు కురుస్తున్న తరుణంలో వరద నీళ్లు వెళ్లకుండా అడ్డుగా మారి ఇళ్లలోకి నీరు వచ్చే ప్రమాదం పొంచి ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ అధికారులు స్పందించి కల్వర్టుకు అడ్డుగా మారిన మిషన్ భగీరథ మెయిన్ వాళ్ ను తొలగించాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.







## మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ సర్వీస్ అసోసియేషన్



హైదరాబాద్ జూన్ 12 (నగరనిజం న్యూస్ ) తెలంగాణా రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ సర్వీస్ అసోసియేషన్ (TGVASSA & TAHOSA) సభ్యులు మినిస్టర్ క్వార్టర్ లో పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ, పాడి, మత్స్య, యువజన కీడల శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలోతెలంగాణా రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ సర్వీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా మన్యం రమేష్ బాబు, జనరల్ సెక్రెటరీ డా గంధం నాగయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ డా మారం శ్రీధర్ రెడ్డి, TGOs' రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ డా కె.రామారావు, TVA జోనల్ సెక్రటరీ డా మేళ్ళ చెరువు కిరణ్ కుమార్,డా. అహ్మద్‌తో పాటుగా ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా శ్రీనివాస్ శెట్టి,జనరల్ సెక్రెటరీ డా సట్ల వెంకట్ , డా విజయ్ భాస్కర్ రెడ్డి, మరియు డా నోవా డా విద్యానంద్ గౌడ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆధునాతన ఆర్థోపెడిక్ వైద్య సేవల్లో మరో కీలక ఘట్టం హైదరాబాద్ మలక్‌పేట యశోదా ఆసుపత్రిలో ఒకేసారి రెండు మోకాలి చిప్పల మార్పిడి శస్త్రచికిత్స




ఖమ్మం: జూన్ 12, ( నగర నిజం బ్యూరో ):హైదరాబాద్ మలక్ పేటలోని యశోదా ఆసుపత్రి అధునాతనమైన ఆర్థోపెడిక్ వైద్య సేవల్లో మరో కీలక ఘట్టానికి నాంది పలికింది . ఖమ్మం జిల్లాలోని ఎన్కూరు ప్రాంతానికి చెందిన తుమ్మ నాగమణి కొన్ని సంవత్సరాలుగా తీవ్రమైన ఆస్టియో ఆర్థరైటిస్ , ఓ ఏ రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఆర్ ఏ లతో బాధపడుతోంది . చాలాకాలంగా ఆమెకు అడుగు తీసి అడుగు వేయడం కూడా కష్టతరమైపోయింది . కనీసం తన పనులు తాను చేసుకోలేని స్థితికి రోగి చేరుకుంది . నిపుణులైన హైదరాబాద్ మలక్ పేట , యశోదా ఆసుపత్రి వైద్యబృందం ఆమెకు రెండు మోకాళ్లకూ ఒకేసారి మోకాలి చిప్పల మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించి ఓ సరికొత్త జీవితాన్ని ప్రసాదించింది . తుమ్మ నాగమణి తీవ్రమైన మోకాలి నొప్పి , నడవడంలో తీవ్రస్థాయి ఇబ్బందులు , మోకాళ్ల జాయింట్లు పూర్తిగా దెబ్బతిన్న స్థితిలో హైదరాబాద్ మలక్ పేటలోని యశోదా ఆసుపత్రిలో చేరారు . వీటివల్ల ఆమె పూర్తిగా మంచానికే అంకితమైన పరిస్థితి . విస్తృతమైన వైద్య పరీక్షలు , క్లినికల్ మూల్యాంకనం , మరియు రేడియాలజికల్ పరిశీలనల అనంతరం , ఆమెకు ఎండ్-స్టేజ్ ఆస్టియోఆర్థరైటిస్ ఉందని వైద్యులు నిర్ధారించారు . దీనికి తోడు ఆస్టియోపోరోసిస్ , అంతకు ముందు చేసిన కుడి మోకాలిచిప్ప మార్పిడి టీకేఆర్ ఆమె పరిస్థితిని మరింత దిగజార్చాయి . హైదరాబాద్ మలక్ పేట్ , యశోదా ఆసుపత్రి ఆర్థోపెడిక్ బృందం , సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కృష్ణ సుబ్రమణ్యం నాయకత్వంలో జనవరి 25, 2025న రోగికి విజయవంతంగా ఎడమ మోకాలి సంపూర్ణ మార్పిడి శస్త్ర చికిత్స టీకేఆర్ చేసింది . అత్యాధునిక శస్త్రచికిత్సా పద్ధతులు , క్రమబద్ధమైన శస్త్రచికిత్స తర్వాతి చికిత్స (ఫిజియోథెరపీ) కారణంగా , తుమ్మ నాగమణి పరిస్థితి క్రమక్రమంగా మెరుగయ్యింది . ఆమె అతి తక్కువ సమయంలోనే తిరిగి చక్కగా నడవగలిగారు . కేవలం మూడు రోజుల్లో రోగి పూర్వ స్థితితో పోలిస్తే చాలా మెరుగైన కదలికలతో నడవగలిగే స్థాయికి చేరుకుని ఆసుపత్రినుండి డిశ్చార్జ్ అయ్యి పూర్తి స్వాతంత్ర్యంతో తన పనులు తాను చేసుకోగలిగే స్థితిలో ఇంటికి తిరిగి వెళ్లారు . హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రిలో మాత్రమే కాక యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని , నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు , వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని డైరెక్టర్ గోరుకంటి పవన్ , యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి , శ్రీనివాస్ చిదుర తెలిపారు . నిపుణులైన యశోదా ఆసుపత్రి వైద్య బృందం సాధిస్తున్నఅద్భుతమైన విజయాలకు , అందిస్తున్న అంతర్జాతీయ స్థాయి అత్యాధునికమైన వైద్య సేవలకు ఈ కేసు మరో చక్కటి ఉదాహరణ . హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రిలో మాత్రమే కాక యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని , నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు , వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని మలక్ పేట యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్ , యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి , జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర లు ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు .

## నాగా సీతారాములు ను సన్మానించిన కొత్తగూడెం సోసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు



ఖమ్మం: జూన్ 12, ( నగర నిజం బ్యూరో ): కొత్తగూడెం : టీపీసీసీ జనరల్ సెక్రటరీగా నియమితులైన నాగా సీతారాములు ను సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత 3 దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు చేస్తున్న కృషిని గుర్తించిన కాంగ్రెస్ అగ్ర నాయకత్వం సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు ఈ సారి ఆయనకు టీపీసీసీ జనరల్ సెక్రటరీగా అవకాశం ఇవ్వడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలోనే కాక జిల్లా వ్యాప్తంగా ఆయన చేస్తున్న కార్యక్రమాలను గుర్తించి ఆయనకు నామినేట్ పదవి ఇవ్వాలన్నారు. యాదవ వర్గానికి చెందిన సీతారాములుకు ఇవ్వడం వల్ల బీసీలకు సమన్యాయం చేసినట్టు అయిందన్నారు. మత్స్య శాఖ అధ్యక్షులు బానోత్ సూర్యం, భక్తుల రమేష్, కార్యదర్శి పిట్టల సాయిలు, మాజీ అధ్యక్షులు లింగం లక్ష్మయ్య, డైరెక్టర్ బానోతు మున్న కోఆప్షన్ సభ్యులు ఎట్టి భాస్కర్ రావు, గౌరవ సభ్యులు అజ్మీర, అమ్రు భూక్య లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు బత్తుల రమేష్,దండు కృష్ణయ్య, వడుగు నరసింహారావు, మల్లిపెద్ది నాగరాజు చల్ల వెంకటేష్ కోమారి రవీందర్ చేతుల మహేష్, గుగులోతు కోటేష్, భూక్య సంతోష్ తదితరులు నాగా సీతారాములు ను సన్మానించారు.

## పొంగులేటి హయంలో పాలేరు అభివృద్ధి

- తిరుమలాయపాలెం మండల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో దయాకర్ రెడ్డి



ఖమ్మం: జూన్ 12, ( నగర నిజం బ్యూరో ):తిరుమలాయపాలెం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హయంలో పాలేరు అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో తిరుమలాయపాలెం మండల లబ్ధిదారుల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ గురువారం జరిగింది. 137 మందికి సుమారు రూ. 45లక్షలు విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఉద్దేశించి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరిచేర్చిందని పేర్కొన్నారు. అలాగే మంత్రి పొంగులేటి కూడా పాలేరు నియోజకవర్గ ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను సమకూరుస్తున్నారన్నారు. విద్య, వైద్యం, రోడ్లు, విద్యుత్, తాగునీరు, సాగునీరు ఇలా వేటికి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడంలో ముందున్నారని తెలిపారు. తిరుమలాయపాలెం మండలానికి 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రితో పాటు ఐటీఐ కళాశాల కూడా మంజూరైందని పేర్కొన్నారు. త్వరలోనే వీటి నిర్మాణం పూర్తిఅయ్యి మండల ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడా మంగీలాల్, రామసహాయం అరవింద్ రెడ్డి, జడల నగేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి, రాం రెడ్డి, తాటికొండ కిరణ్, లింగన్న, తవడబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రక్తదాత ప్రాణాలను కాపాడే వ్యక్తితో సమానం డాక్టర్ లిల్లీ మేరి



డాక్టర్. లిల్లీ మేరి

**• (రేపు ప్రపంచ రక్త దాతల దినోత్సవం)**

కొడంగల్ జూన్ 12 (నగరనిజం న్యూస్ )అత్యవసర పరిస్థితుల్లో మరొకరి ప్రాణం పోసేది రక్తదానం. దీనిని కృత్రిమంగా ఉత్పత్తి చేయడం సాధ్యపడదు. రక్తదానం ఒక పవిత్ర కార్య. పోయిన ప్రాణాలను మనము ఎలాగో తీసుకురాలేము. చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడే ప్రాణాలను ఒక్కోసారి సాటి మనిషి రక్తముతో కాపాడగల ము. ఇది రక్త దానము తోనే సాధ్యం. పుట్టినరోజులు, పెళ్లిరోజులు చేసుకుంటూ బంధుమిత్రులకు విందు ఇవ్వడం కంటే ఇలాంటి రోజులలో రక్తదానం చేయడం గొప్ప సంతృప్తినిస్తుంది. అయితే దురదృష్టవశాత్తు రక్తదానంపై ప్రజలలో ఇంకా సరైన అవగాహన లేదు. ఎన్నో అపోహలు వెంటాడుతున్నాయి. రక్తదానం చేస్తే లాభాలేంటి అనే అంశాలపై ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా డాక్టర్ పూదోట లిల్లీ మేరి, ప్రిన్సిపల్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, కొడంగల్ తో ప్రత్యేక కథనం..,

విధి వంచితులకు, క్షతగాత్రులకు, ప్రమాదం బారిన పడి అల్లాడే వారిని బతికించడానికి ఇవ్వాల్సింది రక్తం. ఒకప్పుడు రక్తదానం చేయాలంటే భయపడేవారు. ఇప్పుడు రక్తం ఇవ్వడానికి ముందుకు వస్తుండడం శుభపరిణామం. రాష్ట్రంలో ఎంతోమంది దాతలు రక్త నిధి కేంద్రాలను ఏర్పాటు చేసి అవసరమైన వారికి రక్తం అందించి ఎంతో మంది అభాగ్యుల ప్రాణాలు నిలుపుతున్నారు. ప్రాణం నిలపడానికి అవసరమైన ఈ రక్తం గురించి చాలామందికి తెలియదు. అసలు రక్తదానం ఎందుకు చేయాలి. రక్తదానం చేయాలంటే ఎవరిని సంప్రదించాలి.

**• ఎవరు రక్తదానం చేయాలి :**

18 నుంచి 65 సంవత్సరాల లోపు ఉండి 45 కిలోల కంటే బరువు ఎక్కువగా ఉన్న ఆరోగ్యవంతులు రక్తదానం చేయవచ్చు. గతంలో రక్తదానం చేసి ఉంటే మూడు నెలల తర్వాత తిరిగి చేయవచ్చును. రక్తపోటు సాధారణ స్థితిలో ఉన్నవారు, గుండె జబ్బులు లేనివారు రక్తదానం చేయవచ్చును. రక్తదానం చేసినా చేయకపోయినా ప్రతి మనిషి రక్తలోని జీవకణాల జీవిత కాలము నాలుగు నెలలు మాత్రమే. రక్తదానం చేసిన తర్వాత 24 గంటల లోగా ప్లాస్మా ఏర్పడుతుంది. నాలుగు వారాల్లోగా జీవ కణాలు ఏర్పడతాయి.

**• రక్త మార్పిడి ఎందుకు?**

రక్తంలో భాగంగా ఉండే కొన్ని అంశాలు తగ్గిన, శరీరంలో తగినంత రక్తం లేకపోయినా, రక్త మార్పిడి అవసరము. మన రాష్ట్రంలో అత్యవసరంగా రక్తాన్ని ఎక్కించాల్సిన కేసులు ఎక్కువ కావడం గమనార్హం. రక్తం అవసరమైన వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి, రక్తహీనతతో బాధపడే వారికి, సికిల్ సెల్, తల సేమియా వంటి జన్యు సంబంధ వ్యాధులకు గురైనప్పుడు రక్తమార్పిడి తప్పనిసరి. తల సేమియా వ్యాధిగ్రస్తులకు హిమోగ్లోబిన్ తయారయ్యే జన్యువులు లోపిస్తాయి. వీరికి ప్రతి 20 రోజులకోసారి రక్త మార్పిడి జరగాలి. సికిల్ సెల్, అనీమియా వ్యాధిగ్రస్తులకు ఎర్ర రక్త కణాలు కొడవలి ఆకారంలోకి మారిపోయి రక్తప్రసరానికి ఆక్సిజన్ సరఫరాకు పనికి రాకుండా పోతాయి. కొంతమంది స్త్రీలలో ప్రసవం తర్వాత పోస్ట్ పార్టం హేమరేజ్ అనే సమస్య వస్తుంది. ఫలితంగా రక్తస్రావ సమస్యకు గురవుతారు. అలాంటి వారికి రక్తమార్పిడి అవసరం అవుతుంది.

**• రక్తము రకాలు:**

రక్తంలో నాలుగు గ్రూపులుంటాయి. ఏ, బి, ఓ, ఏబి ఆర్హెచ్ పాజిటివ్ లు, నాలుగు ఓ ప్లస్, ఎ ప్లస్, బి ప్లస్, ఏ బి ప్లస్ లు ఉంటాయి. ఆర్ హెచ్ నెగిటివ్ లు నాలుగు ఓ మైనస్, ఏమైనస్, బి మైనస్, ఏ బి మైనస్ గ్రూపుల వారు. నాలుగు గ్రూపుల వారికి రక్తదానం చేసే అవకాశంఉంటుంది. దేశ జనాభాలో రక్తము 1%ఒకటి నుంచి1.5% వరకు అవసరము అవుతుందని సర్వే రిపోర్ట్ లు తెలియజేస్తున్నాయి. కానీ రక్త సేకరణ మాత్రము 0.80% వరకు రక్తాన్ని సేకరిస్తున్నారు. అంటే మన జనాభాలో 0.20% మంది రక్తం దొరకగా మృత్యువాత పడుతున్నారని గణాంకాలు చెప్తున్నాయి. దీనిని బట్టి రక్తదాన ఆవశ్యకత ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. దేశ జనాభాలో ప్రతి వంద మందిలో 400 నుంచి 450 మందికి ఓ ప్లస్ రక్తము, 200 నుంచి 250 మందికి ఏ ప్లస్ రక్తము, 200 నుంచి 250 మందికి బి ప్లస్ రక్తము, 70 నుంచి 80 మందికి ఏబి ప్లస్ రక్తము, ఒక శాతం చొప్పున నెగటివ్ గ్రూప్ రక్తము ఉంటుంది.

**• ఎర్ర రక్త కణాలు:**

రక్తంలో 40- 45 శాతం ఉంటాయి. ఊపిరితిత్తుల నుంచి శరీరంలోని కణాలన్నిటికీ ఆక్సిజన్ తీసుకువెళ్తాయి. తిరిగి కార్బన్డయాక్సైడ్ ను ఊపిరితిత్తులకు మోసుకు వస్తాయి. రక్తము నుంచి వేరు చేసిన తర్వాత 30-35 రోజుల వరకు నిల్వ ఉంటాయి. వ్యాధులు రాకుండా రక్షించేది మాత్రం తెల్ల రక్త కణాలే.

**• ప్లాస్మా:**

రక్తంలో 55 నుంచి 60 శాతం వరకు ప్లాస్మాకణాలు ఉంటాయి. రక్తంలో ఉండే ద్రవరూపము ప్లాస్మా. ప్లాస్మాలో 92 శాతం నీరు, ఏడు శాతం ప్రోటీన్లు, ఒక శాతం ఖనిజాలు ఉంటాయి. దీని రక్తం నుంచి వేరు చేసిన తర్వాత ఒక ఏడాది వరకు నిల్వ చేయవచ్చు.

**• ప్లేట్లెట్స్ (రక్త కణాలు):**

రక్తము గడ్డ కట్టడానికి, వీటి పరిమాణం తగ్గితే రక్తస్రావాన్ని ఆపడం కష్టం. ప్లేట్లెట్స్ కణాలను తీసిన రోజే అవసరమైన వారికి ఎక్కిస్తారు.

**• క్రయోప్రెసిపిటెట్ (ఫ్యాక్టర్-8):**

హిమోఫిలియా ఉన్నవారికి దీనిని ఎక్కిస్తారు. దీనికి గడ్డ కట్టించే స్వభావం ఉంటుంది.

**• రక్తదానం చేయాలనుకుంటే :**

హైదరాబాద్ నగరంలో సుమారు 150 కి పైగా రక్తనిధి కేంద్రాలున్న రక్తనిది సేకరణకు ప్రభుత్వ ఆసుపత్రులలో గల రక్తనిధి కేంద్రాలకుగాని, రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రాలకుగాని, అనుమతి పొందిన రక్త నిధి కేంద్రాలకు మాత్రమే ప్రభుత్వం సేకరణకు అనుమతినిచ్చింది..

**• రక్తం అవసరమైతే:**

రక్తం అవసరమైన వ్యక్తులు నగరంలోని అనుమతి పొందిన రక్తం కేంద్రాల నుంచి రక్తాన్ని తీసుకోవాలి. ప్రభుత్వ, రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రంలో తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఉచితంగానూ మిగిలిన వ్యక్తులకు ఏ గ్రూపు రక్తం అయినా 1050 రూపాయలకు ఇస్తారు.డాక్టర్ పూదోట లిల్లీ మేరి, ప్రిన్సిపల్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, కొడంగల్ యందు విధులు నిర్వహిస్తూ, తన విధి నిర్వహణతో పాటు పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. లిల్లీ మేరి వృత్తి బోధన, ప్రవృత్తి రక్తదానం. ఆమె 1994 నుండి నేటి వరకు 31 సార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది. ఆమె ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేయునప్పుడు గర్భిణీ స్త్రీలు రక్తహీనతతో, ప్రసవ వేదనలో బాధపడుతున్నప్పుడు ఆ సమయంలో రక్తం ఇచ్చేవారు అందుబాటులో లేకపోవటంతో వారు మృతి చెందుతూ ఉండేవారు. ఆ ఘటన లిల్లీ మేరిని ఎంతగానో కదిలించింది. ఆపదలో ఉన్న వారికి రక్తం అవసరమని చిన్న వయసులోనే బలంగా నాటుకుపోయిన ఈ ఘటన రక్తదానానికి ఆమెను పురిగొలిపేలా చేసింది. మొదటిసారిగా 1994లో గాంధీ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి యందు స్వచ్ఛందంగా రక్తదానం చేసిన ఆమె నేటి వరకు తన సేవా కార్యక్రమాన్ని ఆపలేదు. ఒక్కోమారు ఏడాదిలో రెండు సార్లు రక్తదానం చేసిన సందర్భాలు ఉన్నాయి. ప్రభుత్వ రక్తనిధి కేంద్రాలలో ఎక్కువ మార్లు రక్తదానం చేసినట్లు ఆమె తెలిపారు. అయితే ఆపదలో ఉన్న వారికి రక్తం అందించిన సందర్భాలలో వారి నుంచి దీవెనలను తీసుకోవడం తనకు గర్వంగా ఉంటుందని డాక్టర్ లిల్లీ మేరి చెబుతున్నారు. దీనిలో భాగంగా రోగులకు అవసరమయ్యే రక్తం కొరతను నివారించేందుకు గాను రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రము మరియు ప్రభుత్వ రక్తనిధి కేంద్రాల సహకారముతో కళాశాలలు, యువజన సంఘాలతో పాటు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల యందు స్వచ్ఛంద రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నది. వారితో రక్తదానం చేయించడమే కాకుండా తాను కూడా స్వచ్ఛందంగా 31 సార్లు రక్తదానం చేసింది.రక్తదానం వల్ల ఉపయోగాలు ఎన్నో - డాక్టర్ లిల్లీ మేరి :- 1) రక్తదానం చేసిన ప్రతిసారి ముగ్గురు బాధితుల ప్రాణాలను మనం కాపాడినట్లే. (2) తరచూ రక్తదానం ఇవ్వటం వలన క్యాన్సర్ ముప్పు తప్పుతుంది. (3) సంవత్సరంలో ఒక్కసారైనా ఇస్తే గుండెపోటు ముప్పు 88% మేర తగ్గించుకోవచ్చు . (4) రక్తంలో ఉండే అధిక శాతం ఇనుము వల్ల రక్తనాళాలు పూడికపోయి గుండెపోటు ముప్పు ఉంటుంది. రక్తదానముతో ఈ ఇనుము నిల్వలు తగ్గుతాయి. తద్వారా కాలేయము ఆరోగ్యముగా బాగుంటుంది. . (5) ఎముక మజ్జ కొత్త ఎర్ర రక్త కణాలను ఉత్పత్తి చేస్తుంది. (6) ఒక్కసారి రక్తదానం చేయడం వలన 650 కిలో క్యాలరీలు తగ్గినట్లే. ఈ ప్రక్రియ ద్వారా శరీర బరువు అదుపులోకి వస్తుంది. (7) ఆరోగ్యంతో పాటు మానసిక ఆనందం కలుగుతుంది. ఇది వెలకట్టలేని సంతృప్తినిస్తుంది. కావున ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛంద రక్తదానం చేయవలసినదిగా కోరుచున్నాము.రక్తం ఇవ్వకున్నా ఎర్ర రక్త కణాలు తగ్గిపోతాయి :- ఎర్ర రక్త కణాల (%=దీజ%) సగటు జీవిత కాలము 110 మొదలు 112 రోజులు. ఈ కాల వ్యవధి అనంతరం అవి శరీరంలో నశించిపోతాయి. వాటి స్థానములో కొత్తవి చేరతాయి. ఈ క్రమ విధానములో ప్రతి మానవునిలో ప్రాణం ఉన్నంత వరకు ఈ ప్రక్రియ జరుగుతూనే ఉంటుంది. కాబట్టి మీరు రక్త దానము చేయకపోయినా ఎర్ర రక్త కణాలు నశించిపోతాయి. కాబట్టి రక్తదానం చేయడమే మంచిది.మన శరీరంలో సహజంగా నశించిపోయేలా చేయటం కంటే రక్తదానం చేసి ప్రాణదాతలు కండి.

**• డాక్టర్ లిల్లీ మేరి కు రాష్ట్ర గవర్నర్ అవార్డు:**

ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా జూన్ 14 శనివారం నాడు రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారి చేతుల మీదుగా రాజ్ భవన్ యందు డాక్టర్ లిల్లీ మేరి కు స్వచ్ఛంద రక్తదాత అవార్డును

# కేటీఆర్ ఒక అపురూప దృశ్య కావ్యం

**• కేటీఆర్ సిగ్గుందా ఏం మాట్లాడుతున్నావో అర్థం అవుతుందా**

**• కొంతమంది బేకర్ గాండ్లు చిల్లర గాండ్లు రోడ్ల మీదకు వచ్చి మాట్లాడుతున్నారు**

**• ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్**




హైదరాబాద్ జూన్ 12 (నగరనిజం న్యూస్ ) కేటీఆర్ ఒక అపురూప దృశ్య కావ్యమని,కేటీఆర్ సిగ్గుందా ఏం మాట్లాడుతున్నావో అర్థం అవుతుందాఅని ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ నిప్పులు చెరిగారు.కొంతమంది బేకర్ గాండ్లు చిల్లర గాండ్లు రోడ్ల మీదకు వచ్చి మాట్లాడుతున్నారని, మేం మాట్లాడితే చెవుల్లో రక్తాలు కారుతాయన్నారు.బేకర్ మాటలు మాట్లాడుతున్న బెవకుబ్ గానివి నువ్వుతెలంగాణ ఒక్కటే కాదు దక్షిణ రాష్ట్రాల్లో చిల్లర గాడు ఎవరయినా ఉన్నాడు అంటే వాడు కేటీఆర్ ఒక్కడే నన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ గురించి మాట్లాడే స్థాయి కాదు నీధి మాకు సంస్కారం అడ్డు వస్తుందిమేం మాట్లాడే భాష మీరు తట్టుకోలేరు ఫాల్తు మాటలు మాట్లాడే ముందు తెలుసుకో మైక్ ముందుకు వస్తే చిల్లర మల్లర మాట్లాడకు నీలాంటి వాళ్ళు ఎంత మంది వచ్చిన రేవంత్ కాలి గోటికి సరిపోరన్నారు.నాయన పేరు చెప్పి ఇంకొకరు పేరు చెప్పి రేవంత్ రాలే అయ్యా పేరు మీద రాజకీయాల్లోకి వచ్చిన లుచ్చ నువ్వు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల రక్తం మరుగుతున్నదిచిల్లర మాటలు మాట్లాడుతవర చిల్లరగా ఏం మాట్లాడాలి ఎట్లా మాట్లాడాలి తెలుసుకో అని అన్నారు.ఐదారు మంది చిల్లర గాండ్లను పక్కన బెట్టుకొని ఏం మాట్లాడుతున్నావ్ రారేవంత్ రెడ్డితో ఫోటో దిగి ఫోటో లు పెట్టింది మర్చిపోయావా కౌశిక్వీడు ఇవ్వాళ మాట్లాడుతున్నాడుతిస్మార్ ఖాన్ మాటలు మాట్లాడుతున్నావ్ నోరు అదుపులో పెట్టుకోకుండా చిల్లర మాట్లాడితేతిరిగి సమాధానం చెప్తే తట్టుకోలేరు కేటీఆర్ భజన సంఘాలు కాళ్ళు మొక్కండి ఏమయినా చేసుకోండిరేవంత్ గురించి మాట్లాడితే మీ బద్దలు బాసింగలు అవుతాయని హెచ్చరిఇంచారు.

# గో ఆధారిత వ్యవసాయం తోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం

**• గో ఆధారిత వ్యవసాయం కొనసాగాలి**

**• గోశాలల్లో పశువులను నిర్బంధించవద్దు ప్రకృతిలో స్వేచ్ఛగా అవి తిరుగాడాలి**

**• రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేం సాగర్ యాదవ్**




హైదరాబాద్ జూన్ 12 (నగరనిజం న్యూస్ ) గో ఆధారిత వ్యవసాయం తోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరుగుతుందని, గో ఆధారిత వ్యవసాయం కొనసాగాలని, గోశాలల్లో పశువులను నిర్బంధించవద్దు ప్రకృతిలో స్వేచ్ఛగా అవి తిరుగాడాలని రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేం సాగర్ ఆశపడుతున్నారు. గో ఆధారిత వ్యవసాయం పై ఆయన మాటల్లో చుస్తే కాల చక్రం ఒక్క సారి గిర్రున తిరుగుతే బాగుండు. పల్లె సీమల మట్టి వాసనలు మరో మారు ప రిమళిస్తే ఇంకా బాగుండు. నిర్జీవమైన పుడమి పునరుద్దరణ జరగాలంటే పశువుల మల మూత్రా లతో వ్యవసాయం కొనసాగించాల కొమ్ము ప్రేం సాగర్ పేర్కొన్నారు.. ఆరు పదుల వయస్సు లో తీవ్రమైన అనారోగ్యంతో ఇద్దరు సహాయకులు లేకుండా ఇంటి నుండి బయటకు వెల్లలేని ఆ యన మలి దశలో తొలి పొద్దును చూడాలని పరితపిస్తున్నాడు. ఎద్దు ఎవుసం, గొర్రె మేకలతో అచ్చమైన పల్లె కాజిపల్లెలో జన్మించిన ఆయన భీమారం మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివిన ఆయన ఉద్యోగం కోసం పటణానికి ప్రయనమయిన ప్రేం సాగర్ హైదరాబాద్ లో తీవ్రమైన అనారోగ్యంతో ఇద్దరు సహాయకులు లేకుండా ఇంటి నుండి బయటకు వెల్లలేని ఆ యన మలి దశలో తొలి పొద్దును చూడాలని పరితపిస్తున్నాడు. ఎద్దు ఎవునం, గొర్రె మేకలతో అచ్చమైన పల్లె కాజిపల్లెలో జన్మించిన ఆయన భీమారం మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివిన ఆయన ఉద్యోగం కోసం పట్టణానికి ప్రయనమయ్యా డు. ప్రైవేటు కంపెనీల్లో పని చేస్తూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో నివాసమై ఉంటున్నా... పల్లె సీమల మీద ప్రేమానురాగం తగ్గ లేదు. వయస్సు పెరిగే కొద్ది రకరకాలైన వ్యాధులు ఆయనను వెంబడిస్తున్నా ఎంత మాత్రం వెరువకుండా పశువులను పెంచాలీ వాటి ద్వార వచ్చే మల మూ తాలతో పుడమిని పుణరుద్దరించాలని ఆకాంక్షిస్తున్నాడు. మార్కెట్లో లభించే రక రకాలైన వంగ డాలను సాగు చేస్తూ దిగుబడి పెంచుకోవడం కోసం విరివిరిగా రసాయన ఎరువులు, పిచికారి మందులతో పుడమి సహజ లక్షణాలను కోల్పోందని ఆవేధన వ్యక్తం చేస్తున్నాడు. దీనంతటికి కారణం నాటి వ్యవసాయ విధానం నేడు కొనసాగించకపోయినా కనీసం పశువుల మల మూత్రాల తో పంట పొలాలకు పరిపుష్టి అందించాలని ఆకాంక్షిస్తున్నాడు.రైతు సంక్షేమ సేవా సంఘం ద్వార రాష్ట్ర వ్యాప్త ప్రచారంరైతును రాజుగ చూడాలి.. గోఆధారిత వ్యవసాయాన్ని తీసుకురావాలన్న తలంపుతో రైతు సంక్షే మ సేవా సంఘం ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం ప్రారంభించాడు. జిల్లాల వారిగా తిర ఎగుతూ సేంద్రియ వ్యవసాయం ప్రోత్సహించాలి. పశువులను పెంచి పోషించాలని ప్రచారం చేస న్నాడు. రసాయన ఎరువులు, పిచికారి మందులతో సహజత్వం కోల్పోయిన పంట పొలాలకు వ పున:జీవం అందించాలని కోరుతున్నాడు. పూర్వీకుల అడుగుజాడల్లో నడిచి పుడమి తల్లిని కాపా డుకుందామని ఊరూరా పిలుపునిస్తున్నాడు. భావితరాల వారికి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రకృతిని పర్యావరణాన్ని రెండు కళ్లుగా భావించాలని అభ్యర్థిస్తున్నాడు. రైతు కు టుంబాలు, వ్యవసాయ కూలీలను కలుస్తూ ప్రకృతి వ్యవసాయానికి పూనుకోవాలని కోరుతున్నాడు. 3. దీనికి గోడు ప్రతి ఇంటిలో కాలానుగుణంగా పండ్లనిచ్చే చెట్లు పెంచడం, చెట్టు చేమ లేకుండా - ఏ ఇల్లు ఉండకుండా ప్రతి ఒక్కరు పచ్చదనాన్ని పెంపొందిచుకోవాలని పిలుపునిస్తున్నారు.నలుగున్న సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయ కోసం పరితపనరైతు సంక్షేమ సేవా సంఘం ఏర్పాటు చేసిన ప్రేం సాగర్ గత నాలుగున్న సంవత్సరాలుగా ప్రకృ తి వ్యవసాయం కోసం పరితపిస్తున్నాడు. హైదరాబాద్ లో ఉంటున్న ఆయన పట్టణ పరిసర ప్రాం తాలతో పాటు గ్రామీణ ప్రాంతాల వారిని ప్రకృతి వ్యవసాయంపై అవగాహణ కల్పిస్తున్నాడు. ఆ లేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలిసి రాయగిరిలో రైతులతో సమావేశమైన ఆయన అనారోగ్యాల కు ప్రధాన కారణం రసాయన ఎరువులతో పండించిన పంటలు ఆహారంగా తీసుకోవడమే అని వివరించారు. ఆరోగ్యంగా జీవించాలంటే సేంద్రి పద్దతుల్లో పండించిన పంటలను ఆహారంగా తీ సుకోవాలని సూచించారు. కొర్రలు, సామలు చిరుధాన్యాలు పండించాలని సూచించిన ఆయన రైతు సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో పండ్ల మొక్కలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతు లి సేవా సంఘం ద్వార సుమారుగా ఐదు లక్షల మందికి విత్తనాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. న్వచ్ఛంద సంస్థల ద్వార సీడ్బాల్స్ పంపిణీ చేస్తున్నామని తెలిపిన ఆయన ప్రకృతి వ్యవసాయం వై పు రైతులు దృష్టి సారించాలని కోరినట్లు తెలిపారు.పశువులను గోశాలల్లో బంధించవద్దు.. ప్రకృతిలో స్వేచ్ఛగా పశువులు తిరుగాలిపశువులను గోశాలల్లో నిర్బంధింవద్దని కొమ్ము ప్రేమా సాగర్ యాదవ్ డిమాండ్ చేస్తున్నాడు. వే ముల వాడలో గల రాజేశ్వర స్వామి గోశాలలో ఉన్నటువంటి పశువులు సుమారుగా 3 వేలు ప శువులకు పంపిణీ చేయించడంలో ప్రముఖ పాత్ర పోషించినట్లు తెలిపారు. అదేవిధంగా హైదరా బాద్ పట్టణ పరిసరాల్లో గల ప్రైవేట గోశాలల్లో ఉన్నటువంటి పశువులను రైతులకు పంపిణీ చే యాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. భవిష్యత్తరాల వారికి స్వచ్ఛమైన గాలి, ఆరోగ్య క రమైన ఆహారం అందించడం కోసం తనువు చాలించేంత వరకు గో ఆధారిత వ్యవసాయం వృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ సర్కార్

**• నిప్పులు చెరిగిన ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**



యాదాద్రి భువనగిరి జూన్ 12 (నగరనిజం న్యూస్ )ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పక్షాలపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడడం సిగ్గుచేటని ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కేసీఆర్ అంటేనే ఒక చరిత్ర అన్నారు. ఆయన ఆనవాళ్లను చెరిపేస్తానని విర్రవిగుతున్న సీఎం రేవంత్ రెడ్డి కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ను అర్హులైన వారికి ఇవ్వకుండా కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే ఇండ్లు మంజూరు చేయడం సరికాదన్నారు.నిరుద్యోగ యువతను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో రాష్ట్ర వ్యాప్తంగా 16 లక్షల 28 వేల మంది దరఖాస్తులు చేసుకోవడంతో దడుసుకున్న ప్రభుత్వం జూన్ 2న రుణాల మంజూరు అనుమతి పత్రాలను ఇస్తామని ప్రకటించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు కూడా ఇవ్వకుండా వాయిదాలు వేస్తూ నిరుద్యోగులను నిరాశ పరిచిందన్నారు.బూటకపు మాటలతో పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రానున్న రోజుల్లో గ్రామాల్లో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను తరిమికొట్టడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరే భిక్షపతి, ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, బిసు ధనలక్ష్మి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సిలిపురం అరుణ, బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, కొరటికల్ మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్, యువజన విభాగం మండల అధ్యక్షుడు శంతన్ రాజు, బీఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షుడు సతీష్ గౌడ్, బీఆర్ఎస్ మండల నాయకులు గనగాని మల్లేశం గౌడ్, సైదులు, మధుసూదన్, రాములు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఆడం రాజ్ డెక్కపాటి

- తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఆడం రాజ్ డెక్కపాటి



హైదరాబాద్ జూన్ 12 (నగరనిజం న్యూస్ )బీతెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన డాక్టర్ ఆడం రాజ్ డెక్కపాటి గురువారం రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని వారి కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ కోసం పని చేసిన విధానాలను క్రిస్టియన్ కమ్యూనిటీకి సంబంధించి చేస్తున్న సహకారాలను గుర్తించి తనను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియమించిన విషయంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆడం రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ మరియు కాంగ్రెస్ పార్టీ ఆల్ ఇండియా కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మరియు ఉత్తంకుమార్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదములు తెలిపారు.

# కాచవాణి సింగారంలో స్కంద పాఠశాలను ఘనంగా ప్రారంభించిన చైర్మన్ వెదిరే అశోక్ రెడ్డి

- విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తాం చైర్మన్ వెదిరే అశోక్ రెడ్డి, కరెస్పాండెంట్ లోకేష్ రెడ్డి







మేడిపల్లి,జూన్ 12 (నగరనిజం న్యూస్): విద్యార్థుల బంగారు భవిష్యత్తు బలపడాలంటే బలమైన విద్యా పునాది అవసరం. అలాంటి అభిమతంతో విద్యారంగంలో కొత్త ఒరవడికి నాంది పలికింది స్కంద పాఠశాల. ఘట్కేసర్ మండలం కాచవాణి సింగారంలో, విద్యా వెలుగులు చిమ్మే విధంగా నూతనంగాపాఠశాలఏర్పాటయ్యింది.స్కంద పాఠశాల చైర్మన్ వెదిరే అశోక్ రెడ్డి,కరెస్పాండెంట్ అశోక్ రెడ్డి,డైరెక్టర్లు చంద్ర శేఖర్,రాజ్ కుమార్,భూమేష్ యాదవ్, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో బుధవారం పాఠశాలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈపాఠశాలప్రత్యేకతలలో ప్రధానంగాచెప్పుకోవలసింది ముఖ్యంగా, రెండు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన సువిశాలఆటస్థలం, విశాలమైనతరగతి గదులు, మౌలిక సదుపాయాలతో కూడిన ప్రాంగణం.విద్యార్థుల మెరుగైన అభివృద్ధికి తగిన వాతావరణం అందించాలన్న ఉద్దేశంతో పాఠశాలమేనేజ్మెంట్ ప్రత్యేకశ్రద్ధచూపుతోంది.అంతేకాదు,ఆటలు,పాటలు,సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాసంవంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూనే, నూతన సాంకేతిక విద్యా పద్ధతులు, డిజిటల్ తరగతులు, స్మార్ట్ బోర్డులు, ఇంటరాక్టివ్ లెర్నింగ్ వంటి ఆధునిక టెక్నాలజీలను కూడా పాఠశాలలో ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా చైర్మన్ వెదిరే అశోక్ రెడ్డి మాట్లాడుతూ..... "మేము ఈ పాఠశాల ద్వారా విద్యార్థులకు చక్కటి పునాది వేస్తాం. విద్య మాత్రమే కాదు, క్రీడలు, సృజనాత్మకత, నైతిక విలువలు నేర్పే ఆచరణాత్మక విద్యను అందిస్తాం" అని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ... స్థానికంగా ఈ పాఠశాల ప్రారంభంపట్ల ఆనందం వ్యక్తంచేశారు. "ఇది మా పిల్లల భవిష్యత్తుకు ఓ మెరుగైన దిశ" అని వారు హర్షంవ్యక్తంచేశారు.

# హైల్ టాటామణి చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో గాంధీ హాస్పిటల్‌లో అన్నదానం




హైదరాబాద్ జూన్ 12 (నగరనిజం న్యూ స్)హైల్ టాటామణి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్ పర్సన్ కాకుమాను లూర్దు జ్యోతి గాంధీ హాస్పిటల్ లో ఉన్నటువంటి జనహిత సేవాసంస్థ లో ఉంటున్న పేదలకు మధ్యాహ్నం భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిధులు గా బీజేపీ లీడర్ మేకల సారంగపాణి జలీల్ ఆధ్వర్యంలో హైల్ టాటామణి గ్రూపు సభ్యులు అందరు కలిసి జానహిత సేవాసంస్థలో పేదలకు మధ్యాహ్నం భోజనం పంపిణి చేయడం జరిగింది హైల్ టాటా మనీ చారిటబుల్ ట్రస్ట్, చైర్మన్ ఫౌండర్ డాక్టర్ కాకుమాను జ్యోతి పిల్లర్ మాత పౌండేషన్ నేషనల్ చైర్మన్ ఫౌండర్ పోలంకి జగదీష్ కుమార్, పోస్టినా పౌండేషన్ నేషనల్ చైర్మన్ ఫౌండర్ డాక్టర్ కాకుమాను జ్యోతి, ఈరోజు గాంధీ హాస్పిటల్ లో మా చారిటీ మెంబర్స్ అందరితో కలిసి పేషెంట్స్ ని చూడటానికి వచ్చిన జనాభా అందరికీ 400 మందికి భోజనం మేము సప్లై చేసాము. సావిత్రి ఉప్పు కూడా ప్రెసిడెంట్, బి ప్రేమలత చంపాపేట్ ప్రెసిడెంట్, %ూ% క్రాంతి దీప్య సనత్ నగర్ ప్రెసిడెంట్, పి మురుగన్ అడ్వైజర్, సనత్ నగర్, కొమ్ము ప్రవీణ్ కుమార్ అడ్వైజర్ చందానగర్, . అరుణ ప్రభంజన కరీంనగర్ ప్రెసిడెంట్, జోస్ఫిన్ జనరల్ సెక్రెటరీ హైదరాబాద్, లావణ్య ట్రెజరర్ మేడ్చల్, కళ్యాణి ఇన్సూరెన్స్ వింగ్ మలక్పేట్, కాకుమాను దేవ ధర్మ ప్రవీణ్ కుమార్ సైబర్ క్రైమ్ అడ్వైజర్( ప్రైవేట్ ) ఉప్పరపల్లి, రత్నకుమారి సెక్రటరీ హైదరాబాద్, అమృత ప్రెసిడెంట్ మేడ్చల్, లక్ష్మణరావు ఉప్పరపల్లి,. రాజు జీడిమెట్ల ప్రెసిడెంట్, పోలంకి ఉషారాణి కూకట్పల్లి అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్, జిలీల్ గారు కూడా రావడం జరిగింది

# పాలమూరు బిడ్డ సీఎం రేవంత్ రెడ్డిపై కేటిఆర్ భాష తీరు మార్చుకోకపోతే తాటతీస్తాం-ఎమ్మెల్యే జీయంఆర్

- దేవరకద్ర లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొజీడింగ్లు పంపిణీ
- కెసిఆర్ లక్షల కోట్లు ఖర్చుపెట్టి కట్టిన కాలేశ్వరం ప్రాజెక్టు సంవత్సరం లోపే కూలిపోయింది
- 10ఏండ్ల పాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కట్టలేదని బిఆర్ఎస్ పై మండిపడ్డ దేవరకద్ర ఎమ్మెల్యే జీయంఆర్



జూన్ 12,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ 120,మండలంకు చెందిన వివిధ గ్రామాల 330 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి.అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ ఇండ్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతామని అన్నారు,గత ప్రభుత్వం చేసిన అప్పులకు,మిత్తిలు కట్టుకుంటూనే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు.విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మోసం చేసిందన్నారు,గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల దౌర్భాగ్య, చేతకాని మాజీ ఎమ్మెల్యే పాలనలో దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదని గత ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందని,ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 ఇండ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు,ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేశారు.మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు.నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు ఓరగబెట్టింది ఏమీ లేదని,కాళేశ్వరం పేరుతో వేల కోట్ల ప్రజాధనాన్ని దోచుకుందన్నారు,లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం సంవత్సరంలోని కూలిపోయిందని,కాంగ్రెస్ ప్రభుత్వం 60 ఏళ్ల కింద నిర్మించిన శ్రీశైలం,నాగార్జునసాగర్ ఇప్పటికి చెక్కుచెదరలేదని అన్నారు.మొన్నటి వరకు ఇంజనీర్లను,అధికారులను పక్కనపెట్టి,తన సొంత ఆలోచనతో కాళేశ్వరం నిర్మించానన్న కేసీఆర్ కమిషన్ విచారణ ముందు తన తప్పును,అధికారుల మీద నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై కేటీఆర్ వాడుతున్న భాషపై ఎమ్మెల్యే జియంఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు,కేసీఆర్ తప్పు చేయడంతోనే కాళేశ్వరం కమిషన్ ఆయన్ను విచారించిందని తెలిపారు.విచారణకు పిలిచి కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేరని కేటీఆర్ బలుపు,అహంకారంతో మాట్లాడుతున్నరని,తెలంగాణ ప్రజలు చిత్తుగా ఓడించి ఫామ్ హౌజ్ కు పంపిన కేటీఆర్ కు సిగ్గు రావడం లేదని విమర్శించారు.ఇప్పటికైనా కేటీఆర్ తన భాషను మార్చుకోకపోతే తాట తీస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి,దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజల్ రెడ్డి,వీరప్పయ్య గుడి చైర్మన్ నర్సింహారెడ్డి,లక్ష్మీకాంత్ రెడ్డి,పారుక్ అలీ మరియు అధికారులు ఎంపీడీవో శ్రీనివాసరావు,ఎమ్మార్వో కృష్ణయ్య,వివిధ గ్రామాల నుంచి వచ్చిన మండల ప్రజలు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు..



చౌడాపూర్ మండల ప్రతినిధి జూన్ 12(నగర నిజం):అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చౌడాపూర్ మండల అధ్యక్షులు ఎల్పాటీ అశోక్ కుమార్ అన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మందిపాల్ గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి ముగ్గు పొయ్యడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలనీ ఇతర హామీలను కూడా నెరవేస్తుందన్నారు.నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో సొంత ఇంటి కల నెరవేరుతుందని అన్నారు.అలాగే మొదటి విడతలో ఇండ్లు రాని వారు ఎవరు బాధ పడకూడదు విడతల వారీగా ప్రతి ఒక్క పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల స్పెషల్ ఆఫీసర్ ఉపేందర్,మండల ఎంపీడీవో సోమలింగం,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వరూప,కొకటం శివ శంకర్,రాజు,కేశవులు,పుల్లప్ప,సంటి యాదయ్య,యాదయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మందిపల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు అందజేత..



చౌడాపూర్ మండల ప్రతినిధి జూన్ 12(నగర నిజం) :విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ఎవరైనా ఏదైనా సాధించాలనుకుంటే అది చదువుతో మాత్రమే సాధ్యమవుతుందని మండల విద్యాధికారి రాంచందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్ అన్నారు.నేటి నుండి ప్రభుత్వ పాఠశాలలో బడులు తెరుచూకున్న సందర్భంలో మండల పరిధిలోని మందిపల్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులు,నోట్ పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ..ఇప్పటి నుండి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు పోవద్దని అప్పులు చేసి ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హత కలిగిన ఉపాధ్యాయులతో విద్యను అందిస్తున్నారు.కాబట్టి ప్రైవేటు పాఠశాలలో పది అక్షరాలు నేర్చుకున్న అంతే ప్రభుత్వ పాఠశాలలో రెండు అక్షరాలు నేర్చుకున్న దానితో సమానమని ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నరు.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనం విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందని కాబట్టి విద్యార్థులు,తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు పోవద్దని రానున్న కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే పోటీతత్వం ఉంటుందని ప్రైవేటు బడులను ప్రైవేటు పాఠశాలల వైపు కన్నెత్తి చూడకుండా ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు రావాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసి అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్ మాట్లాడుతూ..గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించి సర్వనాశనం చేసిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.పాఠశాల తరగతి గదులు తెరుచుకోకముందే పాఠశాలకు విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు విద్యార్థినీ విద్యార్థులకు దుస్తులను పాఠశాలకు చేర్చిందని ఇది విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి పెట్టిన ప్రత్యేక దృష్టికి నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫిసార్ ఉమేష్,ఎంపీడీఓ సోమలింగం,పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,సలీమ్,శివ శంకర్,యాదయ్య,నరేష్,ప్రవీణ్,మహిళా సంఘాల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాకే వన్నె తెచ్చిన మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు 26. వర్ధంతి..



ఖమ్మం: జూన్ 12, ( నగర నిజం బ్యూరో):ఉమ్మడి ఖమ్మం జిల్లా కి అన్నంమెతుకై ఆకలిమంటలను చల్లార్చిన ముఖ్యమంత్రి గా ఒ%స్త్ర%కే ఒక్కడు... సర్దార్ జలగం వెంగళరావు 26వ వర్ధంతి సందర్భంగా స్మృత్యంజలి 1953 వ సంవత్సరం జలగం వెంగళరావు గారి నాయకత్వంలో "వరంగల్ నుండి ఖమ్మం జిల్లా" ఏర్పాటు. సత్తుపల్లి" ఖమ్మం జిల్లాలోనే ప్రతిస్టాత్మకమైన నియోజకవర్గం మన జిల్లా అభివ్రద్దిలో జలగం క్రమ శిక్షణ,కార్యదీక్ష ఆయనకు రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపుని తెచ్చిపెట్టాయి. 1969 లో ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమల మంత్రి గా ఉన్నారు1973లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేశారు.సమర్ధవంతమైన ముఖ్యమంత్రిగా పరిపాలన సాగించారు1986–89 కాలములో రాజీవ్ గాంధి ప్రధాన మంత్రి గా ఉన్నప్పుడు కేంద్ర పరిశ్రమల మంత్రిగా ఉన్నారుఆ మహనీయుడు తెలుగు జాతికి చేసిన సేవలు మరువ లేనివి మంజిరాపై సింగురు ప్రాజెక్ట్, పోచంపాడు ప్రాజెక్టు, కరీంనగర్ దిగువమానేరు బ్యాలెన్స్ రిజర్వాయర్, శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు, రామగుండం సూపర్ ధర్మల్ స్టేషన్ మరియు పాల్వంచ విజయవాడ దిగువ సిలేరులలో విధ్యుత్ కేంద్రాలు విద్యాభివృద్ధి కొరకు మండలానికొక పాఠశాల ఉండే పరిస్థితి ని మార్చి ప్రతీ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేసిన దురంధరుడు ఇవి కాక మరెన్నో కాలేజీలు మరెన్నో విద్యారంగ సంస్థలు స్థాపించారు. సర్ధార్ జలగం వెంగళ రావు మే 1921 లో జన్మించారు 12%ష్ట్ర% జూన్ 1999 లో స్వర్గస్తులైనారు.

# పాఠశాలల పునః ప్రారంభోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ బట్టు నాగిరెడ్డి



మేడ్చల్:జూన్ 12, ( నగర నిజం)– పాఠశాలల ప్రారంభోత్సవ సందర్భంగా మేడ్చల్ పట్టణ పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్డులో గల ఎంపిపిఎస్ పాఠశాలలో పాఠ్యపుస్తకలు ప్రాత పుస్తకాలు ఏకరూప దుస్తులు మేడ్చల్ కమిషనర్ బట్టు నాగిరెడ్డి చేతుల మీదుగావిద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి,ఏ ఏ పి సి చైర్మన్ జ్యోతిశ్వరి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# జిల్లాలో ఘనంగా పండగ వాతావరణంలో పునః ప్రారంభమైన పాఠశాలలు





ద

నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 12 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృతనిశ్చయంతో పని చేయాలని, విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ఆకాంక్షించారు.ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం పాఠశాలల పునః ప్రారంభ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా పండగ వాతావరణం లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిర్వహించారని, విద్యార్థులను పాఠశాలల్లోకి పూలతో స్వాగతం పలికి ఆహ్వానించారని డిఇఓ తెలిపారు.నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న 560 ప్రాథమిక పాఠశాలలు, 125 ప్రాథమికోన్నత పాఠశాలలు, 130 ఉన్నత పాఠశాలలు, 20 కేజీబీవీలు, రెండు మోడల్స్ స్కూల్, ఒక అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల, వివిధ గురుకుల పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయని తెలిపారు. తొలి రోజు 100% ఉపాధ్యాయుల హాజరు శాతం నమోదయిందని, 40 శాతం విద్యార్థులు తొలిరోజు పాఠశాలలకు హాజరయ్యారని డీఈవో రమేష్ కుమార్ తెలిపారు.

## కుట్టు మిషన్ లు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందజేసిన చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేద్ ఉల్లా కొత్వాల్





కల్వకుర్తి: నగర నిజం జూన్ 12 కల్వకుర్తి నియోజకవర్గం, ఆమనగల్, తలకొండపల్లి, కడ్తాల , మాడుగుల్, మండలాలకు చెందిన167 మంది ముస్లింలకు ఇంద్రమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకం మైనార్టీలకు, కుట్టు మిషన్ల పంపిణీ,మరియు 46 మంది కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ గురువారం నాడు ఆమనగల్ కళ్యాణి గార్డెన్ లో నిర్వహించిన కార్యక్రమంలో కుట్టు మిషన్లు పంపిణీ చేసిన స్థానిక ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ్ రెడ్డి రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేద్ ఉల్ల కొత్వాల్ ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తుంది అన్నారు. రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ మైనార్టీల ఉన్నత చదువు కోసం మైనార్టీ కార్పొరేషన్ ద్వారా స్కాలర్షిప్ లు ఇవ్వడంతో పాటు విదేశాలలో ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు అయిల్ శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యట గీతా నరసింహ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నరసింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,ఆమనగల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్, తల కొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి , మాడుగుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, వివిధ మండలాల ముఖ్య నాయకులు లబ్ధిదారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న మంగళారం తలారి శ్రీనివాసకు అంబేద్కర్ రత్న అవార్డు కైవసం



మొయినాబాద్, జూన్ 11(నగర నిజం):మండలంలోని చిన్నమంగళారం గ్రామానికి చెందిన తలారి శ్రీనివాస్ కు రాజ్యంగా నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దళిత రత్న అవార్డు లభించింది. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని అందుకు ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన భాధ్యత మన అందరిపై ఉందని తెలంగాణ అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ చెరువు రాంచందర్ పిలుపునిచ్చారు. నగరం లోని ఖైతరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర మాలల సమితి అధ్వర్యంలో హైదరాబాద్లోని గ్రేటర్ లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆలిం డియా రైట్ ప్రొడక్షన్ అధ్యక్షులు రాజు వస్తాద్, టీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు బరిగెల వెంకటస్వామి, అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ చెరువు రాంచందర్ అధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. వీరి అధ్యక్షుల సమావేశంలో జిల్లాలోని డివిజన్లతో కార్యవర్గ సమావేశం వారి అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని చిన్నమంగళారం గ్రామానికి చెందిన తలారి శ్రీనివాస కు తెలంగాణ దళిత రత్న అవార్డును వారు అందచేశారు. ఈ సందర్భంగా వక్తలు అందరూ పాల్గొని మాట్లాడుతూ అందరూ ఐక్యంగా ఉండి రాజ్యాధికారం వైపు ప్రయాణిం చాలని సూచించారు. అందరూ ఐక్యంగా ఉండి మన హక్కులను కాపాడుకోవాల్సిన భాధ్యత మన అందరిపై ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణ అద్యక్షులు బిట్ల శ్రీనివాస్ రాజు, ఉపాద్యక్షులు మన్నెం వీరస్వామి, గ్రేటర్ అద్యక్షులు మల్లేష్, సంఘం సభ్యులు చామంతుల స్వామి, నాగటి వెంకటేష్, ప్రసాద్, సుమన్, నరేష్ యాదవ్, గజ్జల ఆనంద్ ముఖ్యనాయకులు పాల్గోన్నారు.

## విద్యతో పాటు విజ్ఞానంలో విద్యార్థులు ప్రతిభకనబర్చినప్పుడే గుర్తింపు

**చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ డైరెక్టర్ చీఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారి డాక్టర్ సాత్వికరెడ్డి**



మొయినాబాద్, జూన్ 11(నగర నిజం): ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు విద్యతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించుకోని గుర్తింపు సాధించినప్పుడే మంచి అవకాశాలు అందివుచ్చుకుంటారని చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ డైరెక్టర్, చీఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారి డాక్టర్ సాత్వికరెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని హిమాయత్నగర్ యూనివర్సిటీ కళాశాలలో విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉత్తమ ర్యాంకులు, ఫలితాలు సాధించిన వారిని సన్మానించి అభినందించారు. ఆమె మాట్లాడుతూ విద్య సంస్థలు కేవలం ఆర్థిక వ్యవస్థకే కాకుండా విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేసినప్పుడే ఆ విద్యా సంస్థలకు పేరు ప్రఖ్యాతలు లభిస్తాయని తెలిపారు. చైతన్య యూనివర్సిటీ కళాశాలలో దేశ నలుమూలల నుంచి విద్యార్థులు ఎంఎసీసీ, ఎంఎల్బీ, ఫార్మసీ వివిధ కోర్సులలో ఫలితాలు సాధించిన వారిని కళాశాల తరవున గోల్డ్ మెడల్స్, శాలువాలతో సత్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేట్ డీన్ రాజు, ఫ్యాకల్టీ డీన్ సుందర్రాము, వవన్కుమార్, రాజేందర్రెడ్డి, శ్రీలత, రాజేశ్వరి, కుమారస్వామి, సురేష్, విజయ్, గాదే రాంబాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాయికోడ్ మండలం రాయిపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు



నగర నిజం జూన్ 12 నగర నిజం ప్రతినిధి శ్రీను,సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం రాయిపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్యహాజరై మాట్లాడుతూ...భూ సమస్యల్ని పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకు వచ్చిందన్నారు, ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్నటువంటి భూ సమస్యలు ఈ చట్టం ద్వారా సులువుగా పరిష్కరించుకోవచ్చు అన్నారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి రెవెన్యూ సదస్సులను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమార్ సార్ రెవెన్యూ అధికారులు,నాయకులు రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు,రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్శ్రీ వీరబద్రేశ్వర టెంపుల్ చైర్మెన్ సతీష్ కులకర్ణి,రాయికోడ్ తాజా మాజీ సర్పంచ్ కేదార్ నాథ్ పటేల్,రాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీను పటేల్,ధనుంజయ్ పటేల్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గజ్వేల్ మండల బిజెపి జనరల్ సెక్రెటరీగా బారు అరవింద్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, జూన్, 12,(నగరనిజం): గజ్వేల్ మండల బిజెపి జనరల్ సెక్రెటరీ గా నియమించిన మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, జిల్లా రథసారథి బైరి శంకర్ , గజ్వేల్ మండల బీజేపీ అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్ లకు, గజ్వేల్ మండల సీనియర్ నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అదేవిధంగా పార్టీ నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని, గజ్వేల్ మండలంలో బిజెపి జెండా గ్రామ గ్రామాన ఎగిరెలా , ప్రతి గల్లీలో బిజెపి అభివృద్ధికై నా వంతు కృషి చేస్తానని, ఈ సందర్భంగా వారు బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసిన బారు అరవింద్

## సొసైటీ సహకార సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి: ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**గోదాం శిలాఫలకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**




అబ్దుల్లాపూర్మెట్,12 జూన్ (నగర నిజం) :బాటసింగారం రైతు సేవా సహకార సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని సహకార సొసైటీ ప్రధాన కార్యాలయ ఎరువుల గోదాంను సంఘం చైర్మన్ చేగూరి భరత్ కుమార్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సీహెచ్ భాస్కర్ చారి, డైరెక్టర్లు, స్థానిక నాయకులతో ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పిదప రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని అన్నారు. రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వారి కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ సహకార సొసైటీ సంఘ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం హయాంలో రైతులను పట్టించుకోలేదని అన్నారు. మిగులు బడ్జెట్ లో ఉన్న ప్రత్యేక రాష్ట్రాన్ని అప్పులతో ముంచారని అన్నారు.చైర్మన్ భరత్ కుమార్ మాట్లాడుతూ... రైతుల సంక్షేమానికి పాలకవర్గం కట్టుబడి ఉందని, జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న పాత గోదాంరోడ్డు పనులలో తొలగిస్తారు కాబట్టి ముందు చూపుతో నాలుగు నెలల కాలంలోనే సుమారు 16 లక్షల నిధులు వెచ్చించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొత్త గోదాంను నిర్మించామని తెలిపాడు.రైతులకు సేవా చేసేందుకు సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు.చైర్మన్ అయిన 14 నెలల కాలంలోనే రైతులకు 31 కోట్ల వివిధ రకాల రుణాలు అందించానని తెలిపారు.రైతుల అభివృద్ధి కోసం ముందుంటామని సూచించాడు.ఈ కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ నార్లకొండ మల్లమ్మ జంగమయ్య యాదవ్, మాజీ చైర్మన్ పురం యాదగిరి రెడ్డి, డైరెక్టర్లు గుండె బాలనర్సమ్మ, మొగుళ్ల యాదిరెడ్డి, పగిళ్ల బాల్ రెడ్డి, బిజిలి బాలనరసింహ్మా, గంట శ్రీనివాస్ రెడ్డి, ఇటికెల మహేందర్ రెడ్డి, కొత్తపల్లి జైపాల్ రెడ్డి, మేకల రాములు, చింతల లక్ష్మమ్మ, కందాడి మహిపాల్ రెడ్డి, మేనేజర్ జక్కుల ఐలేష్ యాదవ్, స్థానిక నాయకులు మాజీ జెడ్పిటిసి బింగి దాస్ గౌడ్, బుర్ర మహేందర్ గౌడ్, అంతటి ఊషయ్య గౌడ్, ఎండి గౌస్ పాషా, ఎర్రవెల్లి గౌరీశంకర్ చారి, మేడిపల్లి వెంకటేష్ గౌడ్ సంఘం సిబ్బంది, వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## కొండపోచమ్మ సాగర్ పరిసర ప్రాంతాలను సందర్శించిన గజ్వేల్ ఏసిపి నరసింహులు

**ప్రాజెక్టుల వద్దకు వెళ్లి లోతు తెలియకుండా ఫోటోల కోసం సెల్ఫీల కోసం వెళ్లి ప్రాణాలు పోగొట్టుకోవద్దు**
**మీ పిల్లలు జాగ్రత్త, పిల్లల పై ఓ కన్నేసి ఉంచండి, పిల్లల బాద్యత తల్లిదండ్రులదే**
**ఈత సరదా విషాదంగా మారకుండా చూసుకోవాలి**
**పిల్లలు సరదా కోసం చూడడానికి ఈతకు వెళ్లి తల్లిదండ్రులను తీరని దుఃఖం మిగిలిన వద్దు**
**కొండపోచమ్మ సాగర్, వద్ద కూడా పెట్రోలింగ్ చేయడం జరిగింది**



మర్కుక్ మండలం, జూన్, 12,(నగరనిజం): మండల కేంద్రంలోని కొండపోచమ్మ సాగర్ పరిసర ప్రాంతాలను సందర్శించిన గజ్వేల్ ఏసిపి నరసింహులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాజెక్టుల, చెరువులలో కుంటలలో, వాగులలో సరదా కోసం చెరువులు.. బావులకు వాగులు ఈతకు వెళ్లే పిల్లల విషయంలో తల్లిదండ్రులు మరింత జాగ్రత్తగా ఉండాలి. లేదంటే ఈత సరదా ప్రమాదంగా మారే అవకాశం ఉందని తెలిపారు. ఈత నేర్పించాలని ఉద్దేశం ఉంటే తల్లిదండ్రులు పిల్లల్ని తీసుకుని వెళ్లాలని సూచించారు. ఒంటరిగా మరియు ఫ్రెండ్స్ తో పిల్లలను ఈతకు పంపవద్దని తెలిపారు. పిల్లల గురించి తల్లిదండ్రులు సమయం కేటాయించాలన్నారు.కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన భాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. ఏదైనా ప్రమాదం జరగకముందుకు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు, స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి. ఇంట్లో పెద్దలతో వారు ఎక్కువ సమయం గడిపేలా చూడండి.వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని ఏమైనా కొత్త విషయాలు నేర్పించాలి సూచించారు. తల్లిదండ్రులు వెంబడి తీసుకుని వెళ్లిన పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలని సూచించారు. పిల్లలకు నీటి లోతు తెలవనందున అందులోకి జారీ చనిపోవడం జరుగుతుందన్నారు.ఎంతో భవిష్యత్తు ఉన్న పిల్లలు అర్ధాంతంగా చనిపోతే తల్లిదండ్రుల మనోవేదన ఎవ్వరూ తీర్చలేనిదని పేర్కొన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు.ప్రత్యేకంగా పండుగ దినాలు సెలవు రోజులలో ప్రాజెక్టు వద్ద పెద్దపెద్ద చెరువుల వద్ద పెట్రోలింగ్ మరియు బ్లూ కోల్ట్స్ సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్టు సందర్శనకు వచ్చేవారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా ప్రాజెక్టు లోపలికి వెళ్లవద్దని సూచించారు. ప్రతి శనివారం ఆదివారం కూడా ప్రాజెక్టు వద్ద పోలీస్ పెట్రోలింగ్ ను ముమ్మరం చేయడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్టుల వద్ద హెచ్చరిక బోర్డ్స్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, మర్కుక్ ఎస్ఐ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ ఉపాధ్యక్షుడు వేణు గౌడ్‌ను సన్మానించిన బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్

**వేణు గౌడ్ కు ఉపాధ్యక్ష పదవి పట్ల హర్షం వ్యక్తం చేసిన మాజీ కౌన్సిలర్**



రాజేంద్రనగర్, జూన్ 12(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత ముద్దగౌని వేణు గౌడ్ కు పీసీసీ ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించడం పట్ల శంషాబాద్ మాజీ కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సిద్ధాంతి లోని వేణు గౌడ్ నివాసానికి వెళ్లిన భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్.... వేణు గౌడ్ కు శాలువా కప్పి కిరీటం పెట్టి ఘనంగా సన్మానించారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత వేణు గౌడ్ కు పీసీసీ లో చోటు కల్పించడం తో రాజేంద్రనగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ మరింతగా బలోపేతం అవుతుందని భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ సామాజిక వర్గానికి పీసీసీ కార్యవర్గంలో పెద్దపీట వేసినందుకు పార్టీ అధిష్టానానికి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు చెప్పారు.

# పీసీసీలో రాజేంద్రనగర్‌కు జాక్ పాట్

### ఒకేసారి నియోజకవర్గంలో నలుగురు నేతలకు పెద్దపీట

### పీసీసీ ఉపాధ్యక్షులుగా మాజీ మంత్రి పుష్పలీల, ఎమ్మెస్ వేణు గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా అబ్దేసి వరలక్ష్మి, సానెం శ్రీనివాస్ గౌడ్ కు చోటు

### పీసీసీ నేతలను అభినందించిన కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర కాంగ్రెస్ నేత నరేందర్ సహా నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు





రాజేంద్రనగర్, జూన్ 12(నగరనిజం ప్రతినిధి): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తరణలో రాజేంద్రనగర్ నియోజకవర్గానికి జాక్ పాట్ తగిలింది. ఒకేసారి నియోజకవర్గం లోని నలుగురు సీనియర్ కాంగ్రెస్ నేతలకు పార్టీ అధిష్టానం పీసీసీ కార్యవర్గంలో చోటు కల్పించడంతో నియోజకవర్గం లోని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. మరోవైపు టీపీసీసీ ప్రధాన పదవులు పొందిన నియోజకవర్గ నేతలను ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ తదితర నియోజకవర్గ నేతలు అభినందనలతో ముంచెత్తారు. మహేష్ కుమార్ గౌడ్ సారధ్యం లోని టీపీసీసీ లో రంగారెడ్డి జిల్లా లోని రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలకు చోటు లభించింది. నియోజకవర్గానికి చెందిన మాజీమంత్రి పుష్పలీల తో పాటు ముద్దగౌని వేణు గౌడ్ కు ఉపాధ్యక్షులుగా చోటు కల్పించిన కాంగ్రెస్ అధిష్టానం.... మరో ఇద్దరు సీనియర్ నేతలు అబ్దేసి సదాలక్ష్మి తో పాటు సానెం శ్రీనివాస్ గౌడ్ కు ప్రధాన కార్యదర్శులుగా అవకాశం కల్పించింది. ఉపాధ్యక్షురాలిగా నియమితులైన మాజీమంత్రి కొండ్రు పుష్పలీల ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ ప్రస్తుతం ఆమె గత కొంతకాలంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో నివాసం ఉంటున్నారు.దీంతో ఒకేసారి రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన నలుగురు సీనియర్ కాంగ్రెస్ నేతలకు టీపీసీసీ లో చోటు దక్కడం ఇదే తొలిసారి కావడం విశేషం. దీంతో టీపీసీసీ లో ప్రధాన పదవులను దక్కించుకున్న నేతల అనయాయులతోపాటు కాంగ్రెస్ శ్రేణుల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

**టీపీసీసీ నేతలను ఘనంగా సన్మానించిన కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నేతలు**

టీ పీసీసీ లో ఉపాధ్యక్షుడిగా నియమితులైన ఎమ్మెస్ వేణు గౌడ్ తో పాటు ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన అబ్దేసి సదాలక్ష్మి, సానెం శ్రీనివాస్ గౌడ్ ను తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, శంషాబాద్ మండల్ సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు గడ్డం విజయ శేఖర్ యాదవ్ తదితర నేతలు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతలకు టీపీసీసీ లో అవకాశం కల్పించినందుకు గాను పార్టీ అధిష్టానంతో పాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జ్ఞానేశ్వర్ ముదిరాజ్, జెల్లపల్లి నరేందర్, గడ్డం శేఖర్ యాదవ్, గడ్డం విజయ శేఖర్ యాదవ్ తదితర నేతలు కృతజ్ఞతలు చెప్పారు.టీపీసీసీ లో నియోజకవర్గానికి పెద్దపీట దక్కడంతో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింతగా బలోపేతం అవుతుందని వారు ఆకాంక్షించారు.





# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు

### తాండూర్ మండల లబ్ధిదారులకు 618 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, ధ్రువపత్రాల పంపిణీ

### సమావేశంలో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్పష్టీకరణ





నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 12: పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని వికారాబాద్ జిల్లా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని వీరశైవ ఫంక్షన్ హాల్ లో తాండూర్ మండల పరిధిలోని 618 ఇందిరమ్మ ఇండ్ల మంజురూ, లబ్ధిదారులకు ధ్రువ పత్రాలనుఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు రమేష్ మహారాజ్, రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ధ్రువ పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. మరో వైపు ప్రతి పక్షాలు లేని పోనీ ఊకదంపుడు ఉపన్యాసాలు, కాలయాపన కబుర్లు చెపితే ప్రజలు నమ్మరన్నారు. ప్రజా ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వారు కట్టుకున్న ప్యాలెస్ లు, తదితర వాటిపై పెట్టిన ఖర్చు, శ్రద్ధ పేదవారి ఇళ్ల మీద ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఖర్చు పెట్టే రూపాయి పేదవారికి చెందుతుందా లేదా అని ఆలోచించాలనే ఇంగితజ్ఞానం కేసీఆర్‌కు లేదని విమర్శించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర పీసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి ఉపాధ్యక్షులు రవిగౌడ్, ఎంపీడీఓ విశ్వ ప్రసాద్, హౌసింగ్ అధికారులు, కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షులులొంక నర్సిములు, మండల అధ్యక్షులు నాగప్ప, సీనియర్ నాయకులు రాజ్ కుమార్, శరణు బసప్ప, జర్నప్ప, యూత్ కాంగ్రెస్ తాండూర్ నియోజకవర్గం అధ్యక్షులు తుపాకుల అనిల్, తుపాకుల సుధాకర్, శివ కుమార్, భరత్ కిశోర్, రాజు, సునీల్, శ్రీనివాస్, సుదీర్, అబ్దుల్, హన్మంత్, వెంకటేష్, జగదీశ్, మల్లప్ప, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తాండూర్ మండల్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు ప్రతి ఒక్క కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరైన పత్రాలను అందచేసిన ఎమ్మెల్యే మెగా రెడ్డి



వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 12 వనపర్తి నియోజకవర్గం లో గురువారం నాడు వివిధ మండలాల్లో గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఇద్దరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేయడంతో పాటు ఖిల్లా ఘనపురం, పెద్దమందడి, శ్రీరంగాపురం, పెబ్బేరు మండలం, పెబ్బేరు మున్సిపాలిటీలలోని దాదాపు 1600 మంది ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో సంవత్సరానికి 5 ఇండ్లు కట్టుకుంటూ పోయిన ఇప్పటివరకు నిరుపేదలకు సొంత గూడు ఏర్పడి ఉండేదని, గూడు లేని నిరుపేదలు సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే పట్టింపు లేకుండా ప్రవర్తించారని ఆయన విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలోని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పట్టాల పంపిణీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారువనపర్తి నియోజకవర్గ పరిధిలోని 8 మండలాలు, రెండు మున్సిపాలిటీలకు 173 కోట్ల రూపాయల విలువ గల 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించి నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చమని ఆయన అన్నారుఎన్నికల సమయంలో నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించి నిర్మాణాలు చేపడతామని ఇచ్చిన హామీని నేడు నెరవేర్చుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని ఆయన అన్నారుఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా పంపిణీ చేస్తామని, అదేవిధంగా స్టీలు సిమెంట్ సైతం తక్కువ ధరలకే అందించేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే అన్నారుప్రభుత్వ పథకాలలో ఎవరైనా పైరవీ కారులు , అధికారులు, ప్రజా ప్రతినిధులు, పైసలు వసూలు చేసినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే లబ్ధిదారులకు సూచించారురాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే ప్రతి ఒక్కరిని మీరు గెలిపించి నాకు సహకరించాలన్నారు.ఇతర పార్టీలను గెలిపిస్తే అభివృద్ధికి ఆటంకాలుగా మారుతారని ఆయన అన్నారుకార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 12: వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ కార్యాలయంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు (200 యూనిట్ల కరెంట్, రూ.500 గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు) తదితర వాటి అమలు తీరుపై , తాండూరు పట్టణంలో అమృత్ 2.0, త్రాగునీటిపై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మున్సిపల్ అదికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. మరోవైపు..పబ్లిక్ హెల్త్ ఈఈ ప్రభాకర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి, నిధులు కేటాయించాలన ఎమ్మెల్యే కోరారు.అనంతరం బస్ స్టాండ్ పక్కన సైడ్ డ్రైన్ నిర్మించాలని ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేసిన స్థానిక ప్రజలు. వారి వినతి మేరకు సానుకూలంగా స్పందించి నిర్మాణం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మున్సిపల్ అదికారులు,ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# తాండూరు పట్టణ సమగ్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా.

### తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 12::తాండూరు పట్టణ సమగ్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందనితాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని విలియం మూన్ చౌరస్తాలో రూ.21 లక్షల వ్యయంతో ఆర్టీవో కార్యాలయం నుంచి రాయల్ కాంట వరకు, ఆదర్శ్ నగర్ పాతకుంటలో రూ.2 కోట్ల వ్యయంతో వినాయక కన్వెన్షన్ నుంచి రైల్వే అండర్ బ్రిడ్జి వరకు నూతనంగా నిర్మించే సైడ్ డ్రైన్ నిర్మాణానికి స్థానిక నాయకులు, అధికారులతో కలిసి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సహకారంతో తాండూర్ కికోట్లాది రూపాయలతో అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఒకవైపు అభివృద్ధి, మరొక వైపు %ూ

# చిన్నపిల్లలు చదవాలి తల్లిదండ్రులు మురవాలి

### వనపర్తి పట్టణ యువ నాయకులు గౌనికాడి యాదయ్య



వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 12 గురువారం నాడు ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వనపర్తి పట్టణ ఆరో వార్డులో యువ నాయకుడు గౌనికాడి యాదయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు చిన్నపిల్లలను పనులలో పెట్టకుండా పాఠశాలలో చేర్పించి మంచి చదువు చదివించి ఉన్నంత స్థాయికి ఎదగాలని .పిల్లలు బాల కార్మికులుగా తయారవ్వడానికి ప్రధాన కారణం పేదరికం. పేదరికంతో కొట్టుమిట్టాడే తల్లిదండ్రులు వారి పిల్లల చేతులకు పనిముట్లు ఇచ్చి బాల కార్మికులు గా మర్చి వారి జీవితలని నాశనం చేస్తున్నారు. పేదరికంతో ఇబ్బంది పడే వారికి ప్రభుత్వాలు ఉచిత వసతితో కూడిన విద్యను అందిస్తున్నాయి. కావున తల్లిదండ్రులు పిల్లలను మంచిగా చదివిపించి ఉన్నత శిఖరాలకు చేరుకునే విధంగా చేయాలి అని అన్నారు.

# రీసర్వే పైలట్ ప్రాజెక్ట్ కార్యక్రమంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.



మెదక్ బ్యూరో/ నగర నిజం: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీసర్వే పైలట్ ప్రాజెక్ట్ క్రింద కొన్ని గ్రామాలను ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగా మండలం సహహేదానగర్ గ్రామంలో నిర్వహించిన డిజిటల్ సర్వేనుజిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు .రాష్ట్రములో రీసర్వే క్రింద ఐదు గ్రామాలలో రీసర్వే చేపట్టడం జరిగింది.ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా వట్ప ల్లి మండలంలోని సహహేదానగర్ గ్రామంలో రీసర్వే కార్యక్రమం మొదలైంది.ఈ గ్రామానికి గ్రామపటం లేకపోవడం వల్ల గ్రామంలోని అన్ని భూములను పూర్తి స్థాయిలో మళ్లీ సర్వే చేయడం జరుగుతుంది. మొత్తం సర్వే నంబర్ల పరిధిలో 593.24 ఎకరాల విస్తీర్ణం రీసర్వే చేస్తున్నారు.ఈ కార్యక్రమం ద్వారా భూములపై స్పష్టత, భూ వివాదాల నివారణ, భూ పౌర సేవల మెరుగుదల సాధించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రారంభించిందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా భూములపై స్పష్టత, భూ వివాదాల నివారణ, భూ పౌర సేవల మెరుగుదల సాధించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రారంభించిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడి సర్వేయర్ ఐనేష్, ఆర్డీవో పాండు, సర్వేయర్లు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
**RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE**

# బాలికపై లైంగిక దాడి కేసులో 10 సంవత్సరాల జైలు శిక్ష



మెదక్ బ్యూరో/నగర నిజం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి . డి.వి. శ్రీనివాస రావు ఐ.పి.యెస్. మాట్లాడుతూ... రొయ్యల రాజు మల్లయ్య వయస్సు 35 సంవత్సరాలు అనే వ్యక్తి 27-08-2009 లో 2 వ తరగతి చదువుతున్న బాలిక సాయంత్ర సమయంలో వినాయక మడపం వద్ద ప్రసాదం తీసుకొని వస్తుండగా రాజు అనే వ్యక్తి ఒక స్కూల్ ను చూపించమని బాలికకు అడగగా రాజు వెంట వెళ్లగా స్కూల్ సమీపంలో ఉన్న ఖాళీ స్థలంలోకి తీసుకువెళ్లి అరవకుండా నోట్లో గుడ్డ కుచ్చి లైంగిక దాడికి పలు పడ్డాడు. అట్టి వ్యక్తి పై విచారణ జరిపి చట్టరీత్యా చర్య తీసుకొని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా అట్టి నేరాన్ని విచారించి అప్పటి రామాయంపేట్ సీఐ .పి. విజయ్ కుమార్ కేసు నమోదు చేసి నేరస్థుడిని కోర్ట్ లో హాజరు పరుచగా ప్రస్తుత సీఐ వెంకట రాజా గౌడ్ సాక్షులను ప్రవేశపెట్టగా పూర్తి సాక్షాదారాలను పరిశీలించిన గౌరవనీయులైన జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి శ్రీమతి. జి. నీలిమ గారు ఈ రోజు ఇట్టి కేసులో నిందితుడైన రొయ్యల రాజు అనే నేరస్థుడికి 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు 1 ,000/-రూ జరిమానా విదించినారు.

# పలు గ్రామాలలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ

## ట్రస్ట్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గర్భిణీలు





కల్వకుర్తి: నగర నిజం జూన్ 12 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) కల్వకుర్తి నియోజకవర్గం గురువారం నాడు వివిధ మండలాల గ్రామాలలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది యంగంపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ ఆదేశం మేరకు సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కల్వకుర్తి మండలం గూండూరు గ్రామంలో మరియు వివిధ గ్రామాలలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు పంపిణీ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ సర్పంచ్ శ్వేత యాదగిరి రెడ్డి, ఉప సర్పంచ్ రవీందర్, పార్టీ ప్రెసిడెంట్ వెంకటయ్య, సీనియర్ నాయకులు జంగయ్య, కృష్ణయ్య,లక్ష్మీ కాంత్ రెడ్డి, లక్ష్మరెడ్డి,లక్ష్మయ్య, రామ కృష్ణ రెడ్డి,శివ, అంజయ్య, లక్ష్మణ్,ఆశ వర్కర్లు,గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రైతుల సమస్యలు త్వరితగతిన పరిష్కరమవుతాయి

## 216 గ్రామాలలో గ్రామసభలు నిర్వహించగా 13693దరఖాస్తుల స్వీకరణ

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ బ్యూరో /నగరనిజం: మనోరాబాద్ మండలం రంగాయిపల్లి తూప్రాన్ మండలం రా వెళ్లి లో ఏర్పాటుచేసిన భూభారతి రెవెన్యూ సదస్సు సందర్శించి నిర్వహణ తీరు ను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...అధికారులు పహానిలతో రెవెన్యూ సదస్సులకు హాజరయ్యి సమస్యలు పరిష్కార దిశగా రైతులకు అవగాహన పరచడం జరుగుతుందన్నారు. అందుకనుగుణంగా దరఖాస్తులను పూర్తి చేసేందుకు హెల్ప్ డెస్క్ ద్వారా సహకరిస్తున్నామని అనంతరం దరఖాస్తులను స్వీకరిస్తున్నామని రైతులకు తెలియజేశారు. భూ భారతి చట్టంలో రైతుల భూముల సమస్యలు తప్పనిసరిగా పరిష్కారం అవుతాయని రైతులకు తెలియజేశారు.కలెక్టర్ వెంట తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి, మనోరాబాద్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, తూప్రాన్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం పాఠ్య పుస్తకాలను మండల కేంద్రాలకు పంపిణీ



నగర నిజం జూన్ 12 : సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం మునిపల్లి మండలం మల్లికార్జునపల్లి గ్రామాలలోని ZPHS స్కూల్ లో బడి బాట కార్యక్రమాన్ని మంతురి సుధాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రాయికోడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు,విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలు తెరువక ముందే ప్రభుత్వం పాఠ్య పుస్తకాలను మండల కేంద్రాలకు పంపిణీ చేసిందన్నారు,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచుతూ బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు, అధికారులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతతోపాటు కల్పించే మౌలిక వసతులు తదితర అంశాలను వివరిస్తూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేయాలన్నారు,ఈ కార్యక్రమంలో రాయి కోడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేష్ కురమ, MEO పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, స్కూల్ పిల్లలు మరియు గ్రామ యువకులు డి. ఖలీంపాషా సోషల్ మీడియా మునిపల్లి మండల్ పాల్గొన్నారు.

# నూతన సమాజ నిర్మాణమే లక్ష్యంగా జులై 7న మాదిగల ఆత్మగౌరవ ప్రతీకైన ఎమ్మార్పీఎస్ జెండా ప్రతి గ్రామంలో విజయవంతం చేయాలి

## వనపర్తి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు




వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 7: వనపర్తి జిల్లా వ్యాప్తంగా గురువారం నాడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కార్యచరణ పై దృష్టి సారిస్తే అనుకున్నది సాధించవచ్చు అని వచ్చేనెల జూలై 7న ఆవిర్భావ దినోత్సవ విజయవంతం చేయాలని ఆదేశించారు పెద్దమందడి మండలంలోని మోజర్ల గ్రామంలో కమ్యూనిటీ హాల్ దగ్గర ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని మాజీ సర్పంచ్ గట్టు మన్యం మాదిగ అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్య అతిథులుగా కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు హాజరై మాట్లాడుతూ... అంబేద్కర్ ఉన్నప్పటి నుండి నేటి వరకు మిగిలి ఉన్న సమస్యల పరిష్కారం కోసం పీడిత వర్గాలను ఏకం చేసి దేశవ్యాప్త ఉద్యమాన్ని ఎమ్మార్పీఎస్ నిర్మిస్తుందని అన్నారు. ఎమ్మార్పీఎస్ మాదిగల కోసమే ఏర్పాటు చేసిన, మాదిగల వరకే పరిమితం కాలేదని ఈ సమాజంలో పీడింపబడుతున్న ప్రతి వర్గం పక్షాన నిలబడి తన పోరాటాలను నిర్వహించిందని, పాలకుల మెడలు వంచి అనేక సంక్షేమ పథకాలను ఫలితాల రూపంలో సమాజానికి అందించిందని అన్నారు. ఆరోగ్య శ్రీ అయిన, వికలాంగుల పెన్షన్లైన వృద్ధులు వితంతువుల పెన్షన్లైన ఆకలి కేకల పోరాటంతో రేషన్ కోట బియ్యం పెంపైన ఫాస్ట్ ట్రాక్కోర్టులైన ఇలా ప్రతి వర్గం పక్షాన నిలబడి సమాజం పట్ల తన బాధ్యతను నిర్వర్తించిందని గుర్తు చేశారు.ఈ దేశంలో 100% సక్సెస్ రేట్ ఉన్న ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ గారేనని, కృష్ణ మాదిగ సారథ్యంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మూడు దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటాలు చేసి మాదిగల ఉపకులాల చిరకాల ఆకాంక్షైన ఎస్సీ వర్గీకరణను సాకారం చేసుకున్నామని, విద్యా , ఉద్యోగాల్లో వర్గీకరణ ఫలాలు అందుకునే విధంగా మాదిగ విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలని కోరారు.జులై 7న మాదిగల ఆత్మగౌరవ ప్రతీకైనా ఎమ్మార్పీఎస్ జెండాను ప్రతి గ్రామంలో ఎగరవేయాలని అందుకోసం ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ విభాగాలను పునర్నిర్మానం చేసుకొని మాదిగలను శక్తివంతంగా తయారు చేయాలని అన్నారు, ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉద్యమానికి తోడ్పాటు అందించిన అన్ని వర్గాల పెద్దల్ని పిలిచి సన్మానించి కృతజ్ఞత చాటాలని ఎమ్మార్పీఎస్ శ్రేణులకు వారు పిలుపునిచ్చారు. తదనంతరంకొమ్ము దేవరాజు మాదిగ పెద్దమందడి మండల కో ఇంచార్జి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఏకగ్రీవంగా నియమించడం జరిగింది అధ్యక్షులు: గట్టు భగవంతు మాదిగ ఉపాధ్యక్షులు: గట్టు రామచంద్రయ్య మాదిగ ప్రధాన కార్యదర్శి: గట్టు ఆంజనేయులు మాదిగ కార్యవర్గ సభ్యులు: గట్టు నాగేష్ మాదిగ, గట్టు వెంకటేష్ మాదిగ, గట్టు విజయకుమార్ మాదిగ, సలహాదారులు: గట్టు దయాకర్ మాదిగ, గట్టు మన్యం మాదిగ, గట్టు సతీష్ మాదిగ, గౌరవఅధ్యక్షులు: గట్టు గోపయ్య మాదిగ, గట్టు మన్యం మాదిగ మాజీ సర్పంచ్ మాదిగ, మహేష్ మాదిగ, పెంటన్న మాదిగ, నాగమ్మ మాదిగ ,ఈరన్న మాదిగ మాదిగ, మాదిగ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతతోపాటు కల్పించే మౌలిక వసతులు



జూన్ 12 నగర నిజం ప్రతినిధి: శ్రీను సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం సింగీతం - కర్చల్ గ్రామాలలోని ZPHS స్కూల్ లో బడి బాట కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు, విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలు తెరువక ముందే ప్రభుత్వం పాఠ్య పుస్తకాలను మండల కేంద్రాలకు పంపిణీ చేసిందన్నారు,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచుతూ బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు,అధికారులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతతోపాటు కల్పించే మౌలిక వసతులు తదితర అంశాలను వివరిస్తూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేయాలన్నారు,ఈ కార్యక్రమంలో రాయికోడ్ మండల MEO మనయ్య, MPDO షరీఫ్ సార్, పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు,నాయకులు రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు,రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్, శ్రీ వీరబద్రేశ్వర టెంపుల్ చైర్ మెన్ సతీష్ కులకర్ణి వైస్ చైర్మన్ భీమన్న, రాయికోడ్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కేదార్ నాథ్ పటేల్,యువ నాయకులు రాజు కురుమ శ్రీ వీరబద్రేశ్వర టెంపుల్ మెంబర్ కృష్ణవేణి - వీరేశం,సింగీతం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాజిద్,సీనియర్ నాయకులు మొహమ్మద్ రఫిక్ మియా,జాని,రాజు, మహంకాళి,బాబు,విఠల్,శివకుమార్, అంగన్ వాడీ సిబ్బంది,గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని మరింత విస్తరింప చేయాలని లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం

**ప్రతి ఏడాది మొక్కలు పెంచే కార్యక్రమాన్ని వనమహోత్సవ కార్యక్రమంగా అమలు కలెక్టర్**

**వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 37 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యం మేరకు పనిచేయాలి.**

**చెట్లను నరికితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు**

**పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత**

**పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి....**

**వనమహోత్సవంలో అన్ని రకాల డిపార్మెంట్లు పాల్గొనాలి...**

**చెట్లు నరికితే కటిన చర్యలు తప్పవు..**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




మెదక్ బ్యూరో/ నగర నిజం 12 జూన్ -2025: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగాతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని మరింత విస్తరింప చేయాలని లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది మొక్కలు పెంచే కార్యక్రమాన్ని వనమహోత్సవ కార్యక్రమంగా అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.గురువారం మనోహరబాద్ మండల పరిధిలోని ఐటీసీ పరిశ్రమలో 1000 మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , డీఎఫ్ఓ జోజితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవనమహోత్సవంలో అన్ని రకాల శాఖల అధికారులు పారిశ్రామిక ప్రాంతాలు పాల్గొని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అడవులను కాపాడే బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.జిల్లాలో 37 లక్షల మొక్కలు నాటాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.అన్ని రకాల శాఖల అధికారులు పారిశ్రామిక వేత్తలు ఈ కార్యక్రమంలో భాగంగా కావాలని సూచించారు.చెట్లను నరికితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కటినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సదరు అధికారులు పట్టించుకోకపోతే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రకాష్ రావు ,ఆర్డీఓ జయ చంద్ర రెడ్డి, మరియు మనోహరాబాద్ MRO చంద్రశేఖర్ రెడ్డి , MPDO మనోహరాబాద్ కృష్ణమూర్తి ,MPDO తూప్రాన్ శేషాద్రి మనోహరాబాద్ MPO శ్రీనివాసరెడ్డి , మనోహరాబాద్ APO ఆదినారాయణ ,ఐటీసీ పరిశ్రమ యజమానులు, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరికి లంచాలు ఇచ్చే అవసరం లేదు

## పైసలు అడిగితే నేరుగా నాకు ఫోన్ చేయండి

## ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 12 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) వనపర్తి నియోజకవర్గం గురువారం నాడు పెబ్బేరు మండలంలో ప్రభుత్వ చేపట్టిన వివిధ పథకాల అమలు చేయడంతో లబ్ధిదారులకు పత్రాలు ను అందజేసి ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ ఎ పథకాలైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, గ్యాస్ సిలిండర్లు, రాజీవ్ యువ వికాసం, లాంటి పథకాలను త్వరగా మీకు మంజూరు చేయిస్తామంటూ మీ దగ్గర పైసలు వసూలు చేస్తే నేరుగా నాకు ఫోన్ చేయండి అంటూ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి లబ్ధిదారులకు సూచించారుఎవ్వరికీ ఎవ్వరు ఒక్క పైసా ఇవ్వాల్సిన అవసరం లేదని ఎవరైనా బలవంతపు వసూళ్లకు పాల్పడితే నాకు ఫోన్ గాని వాట్సాప్ మెసేజ్ గాని చేయాలన్నారుఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో లబ్ధిదారులకు అధికారులందరూ సహకరించాలని ఆయన సూచించారు.

# జిల్లాలో ఘనంగా పండగ వాతావరణంలో పునః ప్రారంభమైన పాఠశాలలు



నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 12 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృతనిశ్చయంతో పని చేయాలని, విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ఆకాంక్షించారు.ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం పాఠశాలల పునః ప్రారంభ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా పండగ వాతావరణం లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిర్వహించారని, విద్యార్థులను పాఠశాలల్లోకి పూలతో స్వాగతం పలికి ఆహ్వానించారని డిఇఓ తెలిపారు.నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న 560 ప్రాథమిక పాఠశాలలు, 125 ప్రాథమికోన్నత పాఠశాలలు, 130 ఉన్నత పాఠశాలలు, 20 కేజీబీవీలు, రెండు మోడల్ స్కూల్, ఒక అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల, వివిధ గురుకుల పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయని తెలిపారు. తొలి రోజు 100% ఉపాధ్యాయుల హాజరు శాతం నమోదయిందని, 40 శాతం విద్యార్థులు తొలిరోజు పాఠశాలలకు హాజరయ్యారని డీఈవో రమేష్ కుమార్ తెలిపారు.

# కొల్లాపూర్‌లో అనుమతి లేని పాఠశాలలను మూసివేయాలి: బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి.శేఖర్



కొల్లాపూర్ జూన్ 12 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) కొల్లాపూర్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓ ఇమ్మానుయేలు కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు దారశేఖర్ మాట్లాడుతూ... అనుమతి లేకుండా నడుపుతున్న ప్రవేట్ పాఠశాలలను మూసివేయాలని మరియు తోక పేర్లతో నడిపిస్తున్న పాఠశాలల పైనచర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా ప్రీ ప్రైమరీ పేర్లతో ఆకర్షణీయమైన పేర్లతో తల్లిదండ్రులను మోసం చేస్తూ వేలాదిగా ఫీజులు వసూలు చేయడమే లక్ష్యంగా ప్రవేట్ పాఠశాలలు చర్యలకు పాల్పడుతున్నాయని వారు అన్నారు. ప్రవేట్ పాఠశాల యజమాన్యాలకు కనీస భయం లేకుండా విద్యా వ్యాపారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. సీబీఎస్ఈ, కర్య్కులం, ఒలంపియాడ్, వరల్డ్, ఇంటర్నేషనల్ రకరకాల పేర్లతో పాఠశాలలకు తోకలు కలుపుకొని నిబంధనలకు విరుద్ధంగా ప్రవేట్ పాఠశాలలు వ్యవహరిస్తున్నాయని వాటిపైన జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. పుట్టగొడుగుల్లా నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా వందలాదిగా ప్రైవేట్ పాఠశాలలు పుట్టుకొస్తున్నాయని మరియు ఇష్టారాజ్యంగా ప్రమోషన్స్ చేస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలు నడుపుతూ విద్యార్థులకు సర్టిఫికెట్లు వేరే పాఠశాల నుండి ఇస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని కనీస నిబంధనలు పాటించకుండా విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు, పాఠశాల భవనాలు పూర్తిస్థాయిలో నిర్మాణాలు కాకుండా క్లాసులు ప్రారంభిస్తున్నారు. ప్రమాదశాత్తు విద్యార్థులకు ఏదైనా జరిగితే ఎవరు తల్లిదండ్రులకు విద్యార్థులకు సమాధానం చెప్తారని, జిల్లా విద్యాధికారులు కూడా పర్మిషన్ ఇచ్చే ముందు పూర్తిస్థాయిలో పాఠశాలకు పనులు అయ్యాయా లేదా ప్రభుత్వ నిబంధనలకు లోబడి పాఠశాల నిర్మాణం జరిగిందా అనేదాన్ని చూసి గుర్తింపు ఇవ్వాలని వారు కోరారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో కార్పొరేట్ ఫీజులు నియంత్రాన్ని అరికట్టాలని, పుస్తకాలు పేరిట వ్యాపారాన్ని జిల్లా విద్యాధికారులు వ్యాపారం చేసే వ్యక్తుల పైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి మండల నాయకులు మహమ్మద్ సోహెల్, మాసుం బాబా, శివ, జయరాం, శ్రీమాన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీరంగాపురం- పెబ్బేరు మండలాల్లో పర్యటన

## ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 12 వనపర్తి నియోజకవర్గం శ్రీరంగాపురం పెబ్బేరు మండలాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో నేడు శుక్రవారం ఈ విధంగా పర్యటన వివరాలు 1. ఉదయం 8బీ30 గంటలకు శ్రీరంగాపురం మండలంలోని శేరుపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ భవనం ప్రారంభిస్తారు2. ఉదయం 9 గంటలకు యాప్ పెబ్బేరు మండలం యాపర్ల గ్రామంలో బండలాగుడు పోటీలను ప్రారంభించి, అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తారు3. ఉదయం 10 గంటలకు అయ్యవారిపల్లి గ్రామంలో నిర్వహించే బడిబాట, అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొంటారు అనంతరం గ్రామపంచాయతీ భవనాన్ని భూమి పూజ చేస్తారు4. ఉదయం 10:30 గంటలకు ఈర్లదిన్నె గ్రామంలోని గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారు5. ఉదయం 11 గంటలకు కొత్త సుగూరు గ్రామంలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి అంగన్వాడి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు6. 11:30 గంటలకు బునాది పురం గ్రామంలో పాఠశాల ల్యాబ్ ప్రారంభించి ,అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు7 మధ్యాహ్నం 12 గంటలకు రంగాపురం గ్రామంలో హమాలీ సంఘ భవనాన్ని ప్రారంభించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన ప్రారంభం చేస్తారుభోజనం సమయం 8. మధ్యాహ్నం 1:30 గంటలకు తోమాల పల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారు అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు9. మధ్యాహ్నం 2 గంటలకు శాఖాపూర్ గ్రామంలో మహిళా సంఘ భవనాన్ని ప్రారంభించి అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు10. మధ్యాహ్నం 2 :30 గంటలకు పెబ్బేరు మున్సిపాలిటీలోనీ చెలిమిల్లలో SC కమ్యూనిటీ హాల్ ను ప్రారంభిస్తారు11. మధ్యాహ్నం 3 గంటలకు పెబ్బేరు మున్సిపాలిటీలో అమృత్ స్కీం ద్వారా చేపట్టే పనులకు శంకుస్థాపన చేస్తారుకావున ఇట్టి కార్యక్రమానికి పెబ్బేరు మండల పరిధిలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్దలు యువకులు, పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా మనవి..

# గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలి

## కేశంపేట్ మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా, జూన్ 12 ( నగరనిజం ) : గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేశంపేట మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు తాండ్ర విశాల శ్రావణడ్డి అన్నారు. గురువారం నందిగామ మండలం మేకగూడ గ్రామానికి చెందిన పసుపుల రాయుడు అనే యువకుడు తెలంగాణ మారాథోన్ 5కే రన్ పోటీలలో సీల్వర్ మెడల్ సాధించిన నేపథ్యంలో ప్రత్యేకంగా అభినంధించారు. ఈ సందర్భంగా విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ యువత విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో సైతం రాణించి పేరే ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాక్షించారు. గ్రామీణ యువత రాయుడిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్లో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. నేటి ఓటమే రేపటికి గెలుపుకు నాంధి అవుతుందనే విషయాన్ని ప్రతి యువకుడు గ్రహించాలని సూచించారు. నిరుత్సాహం పడకుండా ఉత్సాహంతో ముందుకు సాగేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.

# మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం

## వృద్ధురాలిపై అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

## సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు చందూనాయక్



ఇబ్రహీంపట్నం, జూన్ 12 ( నగరనిజం ) : వృద్ధురాలిపై అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు చందూ నాయక్ డిమాండ్ చేశారు. మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా చెందాయని దుయ్యబట్టారు. యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి గ్రామంలో 90 ఏళ్ల వృద్ధురాలిపై అత్యాచారం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 90 ఏళ్ల వృద్ధిరాలిపై అత్యాచారం చేసిన ఘటన సభ్య సమాజం తలదించుకునేలా ఉందని అన్నారు. 90 ఏళ్ల వృద్ధురాలు తన ఇంట్లో నిద్రిస్తున్న గుర్తు తెలియని దుండగులు అత్యాచారం చేయడాన్ని సీపీఐ(ఎం) పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తి అయిన మహిళలకు రక్షణ లేదని విమర్శించారు. దేశంలో రాష్ట్రంలో రోజుకు ఎక్కడో ఒకచోట అత్యాచారాలు మానభంగాలు జరుగుతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది యువత గంజాయికి, డ్రగ్స్ కు, మద్యానికి అలవాటు పడి ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు. గంజాయి, డ్రగ్స్ మద్యం అమ్మేవారిపై కోనే వారిపై ప్రభుత్వం తక్షణమే దృష్టి పెట్టి గంజాయి డ్రగ్స్ మద్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. గ్రామంలో వృద్ధురాలిపై అత్యాచారం చేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం భద్రత కల్పించాలన్నారు. వెంటనే వృద్ధురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు, మాజీ ఎంపీటీసీ కె. తావునాయక్, శాఖ కార్యదర్శి కందుల శ్రీరాములు, నాయకులు బట్టు జంగయ్య, కుమార్, పంతునాయక్, భాస్కర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నూతన అడ్మిషన్లు ప్రారంభం



ఇబ్రహీంపట్నం, జూన్ 12 ( నగరనిజం ) : యాచారం మండలం మేడిపల్లి - నక్కర్త ప్రభుత్వ పాఠశాలలో ఉన్న వసతులు పూర్వ విద్యార్థుల కృషి చూసి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మేడిపల్లి మాజీ సర్పంచ్ బోడ కృష్ణ తన కుమారుదుని ప్రైవేట్ పాఠశాల నుండి తీసుకువచ్చి మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువు నేర్పించాలని మేడిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయశ్రీకి అడ్మిషన్ దరఖాస్తు చేసుకున్నాడు. మాజీ సర్పంచ్ బోడ క్రిష్ణను ఆదర్శంగా తీసుకుని మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు తీసుకోవాలని హెచ్ఎం ఉదయశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా బోడ కృష్ణ మాట్లాడుతూ... ప్రధానోపాధ్యాయులు ఉదయశ్రీ వచ్చిన తర్వాత మేడిపల్లి పాఠశాల ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కావున నా కుమారుడిని మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్యతో పాటు ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, డ్రెస్సులు, మధ్యాహ్న భోజనం మరియు పూర్వ విద్యార్థులు దాతలు సహకారంతో టై బెల్ట్ అందజేస్తున్నట్లు తెలిపారు. డబ్బులు వృధా చేసుకోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను అడ్మిషన్ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిషన్ నాయక్, ఏవీజీ ఫౌండేషన్ చైర్మన్ ఆడాల గణేష్, పీఏసీఎస్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

## కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలి

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

## ఎమ్మెల్యేను కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్



ఇబ్రహీంపట్నం, జూన్ 12 ( నగరనిజం ) : స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంచాల మండలానికి చెందిన పేరూరి ప్రసన్న కుమార్ టీపీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా గురువారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని తమ యొక్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాల్లాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రసన్న కుమార్ ను అభినంధించి మాట్లాడారు... స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరవేయాలని కోరారు. బీఆర్ఎస్, బీజేపీ మోసపూరిత హామీలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించాలన్నారు. అనంతరం తనపై నమ్మకం ఉంచి పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తదితరులకు ప్రసన్న కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మంచాల మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వెంకటేష్, చిత్తాపూర్ మాజీ సర్పంచ్ సత్తయ్య, తదితరులున్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

13 శుక్రవారం,జూన్,2025

# చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించండి



ఇబ్రహీంపట్నం, జూన్ 12 ( నగరనిజం ) : ఐదేళ్ల లోపు చిన్నారులను అంగన్ వాడీ కేంద్రాల్లో చేర్పించాలని డీఆర్డీఓ శ్రీలత సూచించారు. యాచారం మండల పరిధిలోని గునుగల్లో గురువారం అమ్మమాట.. అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మూడేళ్లు నిండిన పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించాలన్నారు. చిన్నపిల్లలకు ఆటా,పాటలతో పాటు విద్యాబుద్దులు నేర్పడంతో పాటు చక్కటి క్రమశిక్షణ అలవడుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు ఎంతో ఉల్లాసంగా ఉంటారని తెలిపారు. పిల్లలకు ఎగ్ బిర్యానితో పాటు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. ఆట వస్తువులతో కూడిన బోధన ఉంటుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందించే పౌష్టికాహారం, ఆటపాటలతో విద్య, గర్భిణులకు అందించే సేవలపై ఐసీడీఎస్ సిబ్బంది అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఐసీడీఎస్ సీడీపీఓ వినీత, ఇన్చార్జి ఎంపీడీఓ శైలజ, సెర్ప్ ఏపీఎం సాంబశివుడు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పూర్తి సహకారం అందిస్తాం

**ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించండి**

**ఆరుట్ల 2005-06 బ్యాచ్ పూర్వ విద్యార్థులు**




ఇబ్రహీంపట్నం, జూన్ 12 ( నగరనిజం ) : ఆరుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి తమవంతు పూర్తి సహకారం అందిస్తామని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరుట్ల 2005-06 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తెలిపారు. గురువారం మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ... జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తెలంగాణ ప్రభుత్వం, ఎసీఓఎస్ సంస్థ కొన్ని రూ.కోట్ల నిధులతో అత్యాధునిక ల్యాబ్, గ్రంథాలయం, విశాలమైన ఆట స్థలం, అన్ని వసతులతో అనుభవం ఉన్న అధ్యాపకులతో విద్యా బోధన చేస్తున్నట్టు తెలిపారు. ఈ ఏడాది నుంచి ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ఇంగ్లీషు మీడియం ప్రారంభిస్తుందన్నారు. గ్రామ యువకుల సహకారంతో ఈ పాఠశాలల నిర్మాణ అభివృద్ధి పనులు చురుకుగా చకచక జరిగిపోతున్నాయన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరుట్ల 2005-06 పూర్వ విద్యార్థులు అందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తామన్నారు. పాఠశాలకు, ఆర్థికంగా, సామాజికంగా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గిరిధర్ గౌడ్, కమిటీ సభ్యులు ఎండీ. జానీపాషా, పూర్వ విద్యార్థులు పున్నం రాము, ఎండీ. ఆసీఫ్, నూకం మల్లేష్, ఎండీ. అమీర్, బూర ప్రభాకర్, జిలమోని శ్రీనివాస్, ఎన్నుదల రాకేష్, సంతోష్ రెడ్డి, రావుల రాజు, దేవరాజ్ తదితరులున్నారు.

# విమాన ప్రమాద ఘటన మృతులకు ఆత్మశాంతి కలగాలి

**టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్**

**అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన అత్యంత బాధాకరం.**

**మృతుల కుటుంబాలకు ఆ భగవంతుడు ధైర్యం ప్రసాదించాలి.**

**20 మంది మెడికో లు మృత్యువాత పడడం దురదృష్టకరం.**



షాద్ నగర్ ప్రతినిధి జూన్ 12 నగర నిజం అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన అత్యంత బాధాకరమని, దేశంలోనే ఇదొక దురదృష్టకరమైన సంఘటనని, మృతుల కుటుంబాలకు ఆ భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని, మృతి చెందిన వారి ఆత్మ శాంతి కలగాలని, ఏకంగా విమాన ప్రమాదంలో 230 మంది ప్రయాణికులతో పాటు, ఇద్దరు పైలెట్లు పదిమంది విమాన సిబ్బంది మృతి చెందడం చాలా బాధాకరమని షాద్ నగర్ నియోజవర్గం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. విమానం ఒక మెడికల్ కాలేజీ పై కూలడంతో ఎంతోమంది విద్యార్థులు క్షేత్రగాత్రులు కావడం తోపాటు 20 మంది మెడికో విద్యార్థులు మరణించారని, ఇలా ఇంతమంది ఒకే ప్రమాద దుర్ఘటనలో మరణించడం మనదేశంలో ఇదే ప్రథమమని, ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడే భారతీయులంతా ఒక్కటై బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన కోరారు. క్షతగాత్రులకు సరైన వైద్యం అందే విధంగా ప్రభుత్వం సహాయం చేయాలని, ఇందుకు కారణమైన అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకొని మరొకసారి ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా చూడాలని, ఎన్నో ఆశలతో విమానంలో బయలుదేరిన వారు తమకు తెలియకుండానే మృతి చెందిన వారి ఆత్మ కు శాంతి చేకూరాలని అయన భగవంతుడిని కోరుతూ విచారం వ్యక్తం చేసిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్

# విమాన ప్రమాద ఘటన దురదృష్టకరం.

**మెడికల్ విద్యార్థులు చనిపోవడం బాధాకరం.**

**మహబూబ్ నగర్ జిల్లా మాజీ ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు కొత్తూరు నందిగామ మండలం మాజీ ఎంపీపీ యం ప్రియాంక శివ శంకర్ గౌడ్**



షాద్నగర్ ప్రతినిధి జూన్ 12 నగర నిజం అహ్మదాబాద్ లో కూలిన విమానం సంఘటన అత్యంత దిగ్భ్రాంతికరమని మహబూబ్ నగర్ జిల్లా మాజీ ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు కొత్తూరు నందిగామ మండలం మాజీ ఎంపీపీ యం ప్రియాంక శివ శంకర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. అహ్మదాబాద్లో 242 మందితో కూడిన ఎయిర్ ఇండియా విమానం బోయింగ్ 787-8 డ్రీమ్లైనర్ (విమానం ఏ1171) 232 మంది ప్రయాణికులతో బయలుదేరిందని, 5 నిముషాల లో వీరి విమానం కూలిపోడం దురదృష్టకమైన సంఘటనని వీరిలో 10 మంది సిబ్బంది ఉన్నారని మొత్తం 242 మంది మృత్యువాత పడ్డారని చెప్పారు. విమానంలో సాంకేతిక లోపాలతో ఈ ప్రమాద ఘటన జరిగి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. విమానం మెడికల్ కళాశాలపై దూసుకు వెళ్లడం మరింత బాధను కలిగించిందని 20 మంది మెడికో లు మృత్యువాత పడడం చాల దురదృష్టకరమైన ఘటన అని ఆయన అన్నారు.చనిపోయిన విమాన ప్రయాణికులతోపాటు మృతి చెందిన మెడికో లకు కాంగ్రెస్ పార్టీ తరపున మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

# చేగూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో బడిబాటలో విద్యార్థులు

**ప్రాథమిక పాఠశాల విద్యార్థులకూ సంబంధించిన కిట్లను అందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంకాల శ్రీశైలం, ఆవుల శివశంకర్**



షాద్నగర్ ప్రతినిధి జూన్ 12 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు విద్యార్థులకు యూనిఫామ్ నోట్ బుక్స్ కిట్లను అందించాలని నిర్ణయించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంకాల శ్రీశైలం పౌర శివశంకర్ కలిసి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు యూనిఫాం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల అధ్యక్షురాలు ఎలికట్టే చంద్రకళ, విద్యా కమిటీ అధ్యక్షురాలు మంగలి భాగ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గునుగుర్తి రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంగలి శ్రీనివాస్, విద్యార్థి విద్యార్థినీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాన ప్రమాద ఘటన దురదృష్టకరం. కొత్తూరు మున్సిపల్ తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్



షాద్నగర్ ప్రతినిధి జూన్ 12 నగర నిజం అహ్మదాబాద్ లో కూలిన విమానం సంఘటన అత్యంత దిగ్భ్రాంతికరమని కొత్తూరు మున్సిపల్ తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. అహ్మదాబాద్లో 242 మందితో కూడిన ఎయిర్ ఇండియా విమానం బోయింగ్ 787-8 డ్రీమ్లైనర్ (విమానం ఏ1171) 232 మంది ప్రయాణికులతో బయలుదేరిందని, 5 నిముషాల లో వీరి విమానం కూలిపోడం దురదృష్టకమైన సంఘటనని వీరిలో 10 మంది సిబ్బంది ఉన్నారని మొత్తం 242 మంది మృత్యువాత పడ్డారని చెప్పారు. విమానంలో సాంకేతిక లోపాలతో ఈ ప్రమాద ఘటన జరిగి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. విమానం మెడికల్ కళాశాలపై దూసుకు వెళ్లడం మరింత బాధను కలిగించిందని 20 మంది మెడికో లు మృత్యువాత పడడం చాల దురదృష్టకరమైన ఘటన అని ఆయన అన్నారు.చనిపోయిన విమాన ప్రయాణికులతోపాటు మృతి చెందిన మెడికో లకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

# విమాన ప్రమాద ఘటన దురదృష్టకరం. వెంకమ్మగూడ తాజా మాజీ వార్డ్ నెంబర్ గుండాల శోభారాణి వేణుగోపాల్



షాద్నగర్ ప్రతినిధి జూన్ 12 నగర నిజం అహ్మదాబాద్ లో కూలిన విమానం సంఘటన అత్యంత దిగ్భ్రాంతికరమని నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ తాజా మాజీ వార్డ్ నెంబర్ గుండాల శోభారాణి వేణుగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. అహ్మదాబాద్లో 242 మందితో కూడిన ఎయిర్ ఇండియా విమానం బోయింగ్ 787-8 డ్రీమ్లైనర్ (విమానం ఏ1171) 232 మంది ప్రయాణికులతో బయలుదేరిందని, 5 నిముషాల లో వీరి విమానం కూలిపోడం దురదృష్టకమైన సంఘటనని వీరిలో 10 మంది సిబ్బంది ఉన్నారని మొత్తం 242 మంది మృత్యువాత పడ్డారని చెప్పారు. విమానంలో సాంకేతిక లోపాలతో ఈ ప్రమాద ఘటన జరిగి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. విమానం మెడికల్ కళాశాలపై దూసుకు వెళ్లడం మరింత బాధను కలిగించిందని 20 మంది మెడికో లు మృత్యువాత పడడం చాల దురదృష్టకరమైన ఘటన అని ఆయన అన్నారు.చనిపోయిన విమాన ప్రయాణికులతోపాటు మృతి చెందిన మెడికో లకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.